ANDHRA BHOOMI

SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74003
Office — 72244

ఉదయం ★ Regd. A-309.

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఆంధ్రభూమి

ఎడిటర్ గోరా శాస్త్రి

ఆంధ్రభూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28–00	రు. 23–00
అర్ధ సంవత్సరానికి	రు. 15–00	రు. 12–50
మూడు నెలలకు	రు. 8–00	రు. 6–20

సంపుటి: 3 సంచిక 167 * సికిందరాబాద్ 21-3-1963 గురువారం * 6 పేజీలు 7 నయా పైసలు

ప్రతిఒక్కరు కోరునది...
గవర్నర్ జాడీ బీడీలు
ము ప్పైన రైల్వే స్టేషన్ కోట్లలోను దొరుకును
GOVERNOR BEEDI FACTORY, MADRAS-12

Distributors: S. K. పాషా
1854 సుభాష్‌రోడ్ సికిందరాబాద్ A.P.

కొన్ని ముఖ్యాంశాలు స్పష్టంకానిదే చైనాతో చర్చలు అసంభవం

బొంబాయి బహిరంగసభలో ప్రధాని నెహ్రూ స్పష్టీకరణ

బొంబాయి మార్చి 20 (పి. టి ఐ.)

గతంలో చైనా చేసిన నమ్మకద్రోహాన్ని దృష్టిలో కొన్ని ప్రత్యేకమైన మూలసూత్రాలపై నిర్దిష్టమైన నిర్ణయాలు చేయనిదే ఆ దేశంతో సంభాషణలు జరగడ అసంభవమని ప్రధాని నెహ్రూ నేడు ఇక్కడ అన్నారు.

చౌపాటి మైదానంలో జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో ప్రసంగిస్తూ ఆయన సరిహద్దు సమస్యను అంతర్జాతీయ న్యాయస్థానానికి నివేదించాలన్న ప్రతిపాదనతోసహా ఇండియా చేసిన మధ్యవర్తిత్వ ప్రతిపాదనను చైనా తిరస్కరించిందని అన్నారు

అంతేగాక కొలంబో ప్రతిపాదనలను యథాతథంగా అంగీకరించడానికి కూడా నిరాకరించిందని అన్నారు.

వీటన్నిటిని దృష్టిలో ఉంచితే, భారత దేశాన్ని బలవంతంగా లొంగదీయాలన్న ఉద్దేశ్యమేదో వారి మనస్సులలో ఉన్నట్లు రుజువైందని ఆవిధంగా జరగడం కల్ల అని ఆయన ప్రజల హృదయాలమధ్య ఉద్ఘాటించారు.

ఆ విధంగా పరిష్కారం కుదరాలంటే స్పష్టంగా వివరించిన కొన్ని ప్రత్యేకమైన నిర్దిష్ట సూత్రాల ప్రాతిపదికపై పని సాధ్యమవుతుందని అన్నారు.

కొలంబో ప్రతిపాదనలు ఎట్టి పరిష్కార మార్గాలను రూపొందించలేదనీ అయితే ఉభయ దేశాలు సంభాషణలను ప్రారంభించడానికి అవసరమైన వాతావరణాన్ని మాత్రం సృష్టించాయని అన్నారు. సంభాషణల పరిధిని గురించి ముందుగా ఏమీ చెప్పలేనని అన్నారు

టిబెట్టును చైనా ఆక్రమించడంతో హిమాలయ సరిహద్దులకు ప్రమాదం వాటిల్లిందన్న విషయాన్ని ఇండియా ప్రభుత్వం గుర్తించిందని అన్నారు.

అయితే చైనాతో స్నేహసంబంధాలను కొనసాగించడంద్వారా ఎటువంటి ప్రమాదాన్నైనా నివారించవచ్చని, ఇండియా ఆలోచించిందని ఈ విధంగా తన శక్తిని, దేశఆర్థిక పురోభివృద్ధికై వినియోగిస్తూ వచ్చిందని అన్నారు.

చైనా గాఢస్నేహాన్ని నటిస్తూ, నమ్మకద్రోహం చేసి హఠాత్తుగా పెద్ద ఎత్తున ఇండియాపై దాడికి ఒడిగట్టిందని అన్నారు.



ఆఫ్ఘన్ రాజకుటుంబానికి చెందిన మార్వల్ పావలీ ఆఫ్ఘన్ రాజకుమారి బిల్‌కిస్ ప్రిన్స్ అబ్దుల్ ఎలీ గౌరవార్థ రాజభవన్‌లో టీ పార్టీ జరిగినప్పటి దృశ్యం. చిత్రంలో రాష్ట్రగవర్నర్‌ను, ముఖ్యమంత్రిని కూడా చూడవచ్చు. (ఫోటో: సెంట్రల్ స్టూడియో)

సౌదీఅరేబియా విమాన ప్రమాదం

16 మంది జాడతెలియని స్థితి

సైప్ (పెంచిరివీరా) మార్చి 20 (రాయిటర్)

సౌదీఅరేబియాకు చెందిన కామెట్ విమానం 16 మందితో సహా నేడు ఆల్‌ప్రదేశిక ప్రాంతంలో కూలిపోయింది.

ఈ విమానం నిన్న రాత్రి జెనీవా నుండి సౌదీఅరేబియా రాజుకు ఇక్కడికి కొనివచ్చి మిగిలినవారిని ఇక్కడకు చేర్చే నిమిత్తం తిరిగి వెళ్ళి తెండవపారి ప్రయాణం చేస్తుండగా ఈ దుర్ఘటన సంభవించింది విమానంలోని 16మందిలో నలుగురు ప్రయాణికులు, మిగిలినవారు సైప్ మానిక సిబ్బంది విమానంలోని జాతీయ సైప్రియాలతో బయట పడ్డట్టు సమాచారమేమీ అందలేదు.

సౌదీఅరేబియా రాజు కుటుంబానికి చెందిన జాతీయులు లేరని బేరక్‌లోని సౌదీఅరేబియా రాయబార కార్యాలయ వర్గాలు పేర్కొంటున్నాయి.

విమాన ప్రమాదంలో ఫ్లైట్ లెఫ్టినెంట్ ఎస్.ఎస్.జమ్‌దార్ మృతి

న్యూఢిల్లీ, మార్చి 20 (యు యన్ ఐ.)

ఫ్లైట్ లెఫ్టినెంట్ ఎస్.ఎస్.జమ్‌దార్ జలంధర్ సమీపంలో జరిగిన విమాన ప్రమాదంలో మరణించినట్లు విమాన శాఖ ప్రధాన కార్యాలయం నేడు ప్రకటించింది.

ప్రమాద కారణాలను తెలుసుకునేందుకై విచారణ జరుపాల్సిందని ఉత్తరువులు చేశారు.

మీరు దేశరక్షణ బాండ్లనుకొంటే మీసొమ్ము దేశరక్షణకు తోడ్పడుతుంది

స్వర్గీయ రాజేంద్ర ప్రసాద్ స్మారకసంచిక

రాష్ట్రపతి డాక్టరు రాజేంద్ర ప్రసాద్ అభినందన సమితి నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 20 (పి. టి ఐ.)

స్వర్గీయ రాజేంద్రప్రసాద్ జీవితానికి సంబంధించిన వ్యాసాలు, ఆయన రచనలతో ఏడు వందల పుటలు కల్గిన ఒక "స్మారక సంచికను." ఆయన జన్మదినోత్సవ సందర్భంలో 1963 డిసెంబరు 3 వ తేదీన ప్రచురించడానికి "రాష్ట్రపతి డాక్టరు రాజేంద్రప్రసాదు అభినందన సమితి" వారు సంకల్పించారు.

డాక్టరురాజేంద్రప్రసాదుజ్ఞాపకార్థం తగిన స్మారక చిహ్నాన్ని కూడా నెలకొల్పాలని నిన్న యిక్కడ సమావేశమైన ఈ సమితి నిశ్చయించింది.

ఉపరాష్ట్రపతి డాక్టరు జాకీర్ హుసేన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి యితరులతో పాటు హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి, లోకసభ స్పీకర్ శ్రీ హుకుమ్‌సింగ్, కేంద్ర రేడియో, సమాచారశాఖల మంత్రి శ్రీ బి. గోపాలరెడ్డి విజ్ఞానశాస్త్ర పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్, ఆరోగ్యమంత్రి డాక్టరు సుశీలా నయ్యర్ సీనియర్ నాయకులు విద్యుచ్ఛక్తి శాఖలమంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీంలు కూడా ఉన్నారు.

డాక్టరు రాజేంద్ర ప్రసాద్ రాష్ట్రపతి పదవి విరమణ సందర్భంలో, ఆయనకు విడ్కోలు ఉత్సవం ఏర్పాటుచేయడానికై గత సంవత్సరం రాష్ట్రపతి, డాక్టరు రాధాకృష్ణన్ అధ్యక్షతన "ఈ సమితి" ఏర్పడింది

సమితి పేరును మార్చి "డాక్టరు రాజేంద్రప్రసాద్ స్మారక గ్రంథ సమితి" అన్న పేరు పెట్టాలని కూడా ఈ సమావేశంలో నిశ్చయించారు

ఇంటెగ్రేటెడ్ గ్లాస్ ఫ్యాక్టరీ స్థాపనకు సంకల్పం

అసెంబ్లీలో మంత్రి ప్రకటన: పరిశ్రమల శాఖ పద్దులకు సభ ఆమోదం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ మార్చి 20

సగర సమీపంలో ఇంటిగ్రేటెడ్ గ్లాస్ ఫ్యాక్టరీని హంగరీ సహకారంతో నెలకొల్పాలని పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ సంకల్పించినట్టు పరిశ్రమల మంత్రి డాక్టర్ యం. యన్. లక్ష్మీనరసయ్య నేడు అసెంబ్లీలో తెలిపారు.

ఫ్యాక్టరికి అవసరమైన యంత్రాలు గం దిగుమతికై లైసెన్సు కోసం కేంద్ర ప్రభుత్వానికి ఈ కార్పొరేషన్ త్వరలోనే దరఖాస్తులు సమర్పించగలదని ఆయన అన్నారు

నాల్గవ ప్రణాళికా కాలంలో విశాఖపట్నంలోని భారీ ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పే విషయంపై కేంద్ర భారీ పరిశ్రమల మంత్రితో ఇటీవల ఆయన ఢిల్లీలో జరిపిన సంప్రదింపులు ప్రోత్సాహకరంగా ఉన్నట్టు రాష్ట్ర పరిశ్రమల మంత్రి డాక్టర్ యం. యన్. లక్ష్మీనరసయ్య నేడు అసెంబ్లీలో తెలిపారు

ఈ కర్మాగారానికి కావలసిన నీటిని విద్యుచ్ఛక్తిని భూపతిని అభివృద్ధిచేస్తామని కేంద్రానికి ఈ వరకే రాష్ట్రం తెలిపినదని ఆయన అన్నారు. ముడి ఇనుము లభ్యమయే విషయంపైన ఇతర సమస్యలపైన దర్యాప్తు జరుగుతున్నదని కూడా ఆయన అన్నారు

ఈ కర్మాగారానికి రు. 180 కోటు వ్యయమవుతుందని ఆయన అన్నారు. ఈ కర్మాగార ఉత్పాదక శక్తి 26 లక్షల టన్నులు ఉంటుందని ఆయన అన్నారు.

స్టీమ్ టర్బయిన్ల ఉత్పత్తి

రామచంద్రాపురం భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీలో సంద మెగావాట్ల వరకూ ఉత్పాదక శక్తిగల స్టీమ్ టర్బయినులను ఉత్పత్తి చేయడానికి సోవియేట్ సహకారం లభిస్తుందని స్వామి నాథన్ సంఘం తెలిపినట్టు మంత్రి అన్నారు. ఈసంఘం ఇటీవల చెకోస్లోవేకియాలో పర్యటించింది

ఇతర వాటితోపాటు ఈవిషయంలో కూడా సహకారాన్ని లభింపచేసే ఒప్పందంపై ఇరు దేశాలు సంతకాలు చేసాయని. నిర్ణీతకార్యక్రమం ప్రకారం ఈ ఫ్యాక్టరీని నెలకొల్పడం జరుగుతుందని మంత్రి అన్నారు.

భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీ ఇంజనీర్లను తీసుకొస్తున్నారనే విషయం వాస్తవం కాదని మంత్రి ఖండించారు రాష్ట్ర ప్రభుత్వం అరువిచ్చిన ఇంజనీర్లను తిరిగి రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగంలోకి సంవత్సరాన్ని కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి శ్రీ పి. సుబ్రమణ్యం ఇటీవల నాగాలాండ్‌కి వచ్చినప్పుడు ఈఫ్యాక్టరీ అధికారులను ఆదేశించారని మంత్రి వివరించారు. ఈఫ్యాక్టరీ నిర్మాణ కార్యక్రమం చురుకుగా పాగిపోవాలని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్టులో ఒక భాగంగా నెలకొల్పబడున్న శిక్షణా సంస్థకు ప్రారంభోత్సవం చేసే నిమిత్తం కేంద్రమంత్రి మరోసారి జూలైలో నగరానికి రావచ్చని భావిస్తున్నట్టు ఆయన అన్నారు. ఈ శిక్షణా సంస్థ భవనాన్ని నిర్మిస్తున్నట్టు కూడా ఆయన తెలిపారు.

చిన్న తరహా పరిశ్రమకు విద్యుచ్ఛక్తి సౌకర్యాలు

పరిశ్రమల శాఖ పద్దులపై రెండు రోజుల చర్చకు సమాధానమిస్తూన్న మంత్రి డాక్టర్ లక్ష్మీనరసయ్య చిన్న తరహా పారిశ్రామిక వేత్తలకు సంతోషకరంగా ఉండే శుభ వార్తను తెలియజేసారు. మాతన విద్యుచ్ఛక్తి రేట్లు చిన్న తరహా పారిశ్రామిక వేత్తలకు భారంగా ఉంటుందని గ్రహించి నందువల్ల విద్యుచ్ఛక్తి సరఫరాలో వారికి సౌకర్యాలు కలుగచేసే విషయంపై ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తున్నదని ఆయన అన్నారు. రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డుకు ఇంతవరకు నష్టం వాటిల్లుతున్నందున విద్యుచ్ఛక్తి రేట్లను సవరించడం అవసరమైనట్టు ఆయన తెలిపారు.

ముడిపదార్థాల సరఫరా కొరత

పారిశ్రామిక వాడలలో నెలకొల్పిన కొన్ని చిన్నతరహా పరిశ్రమలకు వచ్చిన ముడి పదార్థాల సరఫరాలో కొరత ఏర్పడడం పట్ల ప్రభుత్వం ఆందోళన చెందుతున్నట్లు మంత్రి అన్నారు అత్యవసర పరిస్థితి కారణంగా విదేశ మారక ద్రవ్యాన్ని అదుపు చేయడంపై నిర్బంధాలు మరింతగా విధించడం వల్ల పరిస్థితి మరింత విషమించవచ్చని ఆయన అన్నారు అయితే లభ్యమయే ముడి పదార్థాల సంపదీని క్రమబద్ధం చేయడం ద్వారా ఏ ఒక్క పరిశ్రమ మూతపడకుండా చూడడానికి ప్రభుత్వం కృషిచేస్తున్నదని ఆయన అన్నారు.

పారిశ్రామికవేత్తల పట్ల ప్రభుత్వ వైఖరి

పారిశ్రామిక రంగంలో సాధించిన అభివృద్ధి స్వల్పమైనదేనని గ్రహించి పారిశ్రామికాభివృద్ధి ఆవశ్యకతమ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలి సంవత్సరాలలోనే గుర్తించినదని ఆయన అన్నారు. పరిశ్రమల స్థాపన పట్ల ఆసక్తి చూపుతున్న వారిపట్ల ప్రభుత్వం పరిగణ వ్యవహరించలేదనడం యథార్థం కాదని ఆయన అన్నారు.

పరిశ్రమలు నెలకొల్పడానికి ఆర్థిక సంపద కలవారిని ఆకర్షించడానికి వీలుగా ప్రభుత్వం శాయశక్తులా కృషి చేస్తున్నదని ఆయన అన్నారు.

సాధారణ పారిశ్రామిక వాడలను సహాయక పారిశ్రామికవాడలను ఒక్క నగరంలోనేకాక వివిధ జిల్లాలలో కూడా నెలకొల్పుతున్నామని ఆయన అన్నారు. పనజ్‌నగర్ వద్ద ఒక సహకార పారిశ్రామిక వాడను నెలకొల్పాలనికూడా సంకల్పించినట్లు ఆయన తెలిపారు పరిశ్రమలు నెలకొల్పే విషయం వివిధ జిల్లా ముఖ్యకేంద్రాలలో భూమిని రిజర్వు చేయడానికి, అవసరమైనప్పుడు నీటిని. విద్యుచ్ఛక్తిని సర

(మిగతా 2వ పేజీలో

సరిహద్దుపొడుగునా భారీఎత్తున చైనా సేనల కేంద్రీకరణ

ఒక్కరోజులోనే భారత భూభాగంలోకి తరలించడానికి వీలుగా టిబెట్‌లో పెకింగ్‌దళాల సమీకరణ

న్యూఢిల్లీ మార్చి 20 (యు. యన్, ఐ)

చైనా గత కొన్ని వారాలుగా ఇండియా సరిహద్దులలో భారీ ఎత్తున సేనలను సమీకరిస్తున్నదని అధికార వర్గాలవారు నేడు ఇక్కడ చెప్పారు.

టిబెట్ లోని స్థావరాల నుండి అగ్రగామి దళాలను చైనా జనవరి నెల మధ్య నుండి ఇండియా సరిహద్దులకు తరలిస్తున్నదని అధికవర్గాలవారు పేర్కొన్నారు

ఇండియాపై తిరిగి భారీ ఎత్తున దాడి జరిపే నిమిత్తం సేనల సమీకరణ జరుగుతున్నదని తాము నిశ్చయంగా చెప్పలేనప్పటికీ అట్టి ప్రమాదం లేకపోలేదని ఆ వర్గాలవారు చెప్పారు.

ఉపసంహరణ వెంటనే సేనల సమీకరణ

చైనా ప్రకటించినట్టు తాము తెలుపుతున్న మక్‌మహాన్ రేఖకు 20 కిలోమీటర్ల వెనుకకు చైనీస్ సేనలు బయలుదేరి ఉపసంహరించుకొని ఉండవచ్చునని తాని లాహా పరిసరాలలోని స్థావరాల నుండి సేనల సమీకరణ వాస్తవమేనని ఆ వర్గాలవారు చెప్పారు గత అక్టోబర్‌లో జరిపిన దురాక్రమణ ఫలితంగా కొంత కాలం పాటు తాము ఆక్రమించిన భారత భూభాగాల నుండి చైనాసేనల సమీకరణ ప్రారంభమైనదని ఆ వర్గాలవారు పేర్కొన్నారు.

కొత్త సేనలను ఇండియాసరిహద్దులకు తరలించడం పూర్వపు దళాల స్థానాలే నియమించడానికో లేక సైనిక శక్తిని అభివృద్ధి పరచడానికో స్పష్టంగా పేర్కొనలేమని, కాని, మూడు రంగాలలో సేనల సమీకరణ జరిగిన్నదని అధికార వర్గాల వారు వివరించారు.

"పెకింగ్‌కు బయలు దేరిన స్నేహ యాత్ర"

భారతీయ జనసంఘ ప్రధాన కార్యదర్శి అసమ్మతి

హైదరాబాదు, మార్చి 20 (పి. టి ఐ)

ఇటీవల పెకింగ్‌కు బయలుదేరిన "స్నేహ యాత్ర"నుతాము వ్యతిరేకిస్తున్నామని భారతీయ జనసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ దీ దయాల్ ఉపాధ్యాయ నేడు అన్నారు.

పత్రికా విలేకరులుమాటాడుతూ అటువంటి పనులు తమకు సమ్మతం గావని, వాటివల్ల యుద్ధ ప్రయత్నాలు కుంటుపడగలవని ఆయన అన్నారు.

కార్మికులకోసం వినియోగదారుల సహకారసంఘాల స్థాపన

అసెంబ్లీలో మంత్రి గురుమూర్తి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ మార్చి 20

రాష్ట్రంలో కార్మికులకు వినియోగదారుల సహకార సంఘాలను నెలకొల్పనున్నట్టు కార్మిక రవాణా మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి నేడు అసెంబ్లీలో తెలిపారు.

ఈ నెలాఖరుకల్లా దాదాపు 44 పారిశ్రామిక సంస్థలకు వినియోగదారుల సహకార సంఘాలు ఏర్పడగలవని ఆయన అన్నారు.

రు 31,76 వేల మేరకు కార్మిక ఫ్యాక్టరీ, ఉద్యోగ శాఖల పద్దులను ప్రతిపాదిస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

కార్మికులకు వినియోగదారుల సహకార సంఘాలను ఏర్పాటు చేసే నిమిత్తం కేంద్ర ప్రభుత్వం ఒక పథకాన్ని రూపొందించినదని ఆయన అన్నారు.

శ్రీ గురుమూర్తి ఇలా ఇలా చెప్పారు.

1962–63 సంవత్సరంలో సవరించిన అంచనాలు రూ 28,63 లక్షలు ఉండగా 1963 – 64 సంవత్సరానికి డైటు అంచనాలలో రూ 31.76 లక్షల మొత్తం కేటాయింపు చేయబడింది 1963–64లో అమలుజరుపవలసిన పథకాల పథకాలకోసం చేసిన రూ. 3.70 లక్షల కేటాయింపుకూడ దీనిలోనే ఉన్నది

పారిశ్రామిక పురోభివృద్ధికి దోహదం చేసే పారిశ్రామిక శాంతిని నిర్వహించి పరిరక్షించవలసిన గురుతర బాధ్యతలన్నీ ప్రధానంగా కార్మిక శాఖమీదనే ఉన్నాయి. పని స్థితిగతులు మంచి వేతనాలు, ఉత్తమ ఉద్యోగసంబంధాలకు

(మిగతా 6వ పేజీలో)

కాశ్మీర్ సమస్య:

ఆక్రమిత ప్రాంతాన్ని తిరిగి స్వాధీనం చేసుకోడమే ఏకైక పరిష్కార మార్గం

భారతీయ జనసంఘం కార్యదర్శి వివరణ

హైదరాబాద్ మార్చి 20

కాశ్మీర్ సమస్యపై ఇండియా పాకిస్తాన్ చర్చలు విఫలమైనాయని. ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతాన్ని పునః స్వాధీనం చేసుకోవడం ఒకటే ఇప్పుడు పరిష్కార మార్గమని భారతీయ జనసంఘం కార్యదర్శి శ్రీ దీనదయాల్ ఉపాధ్యాయ నేడు ఇక్కడ ఒక పత్రికా విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ అన్నారు.

పాక్-చైనా సరిహద్దు ఒప్పందం పట్ల రష్యా అసమ్మతి: ప్రధాని నెహ్రూ వెల్లడి

బొంబాయి, మార్చి 20 (యు. యన్. ఐ.)

ఇటీవల పెకింగ్‌లో సంతకాలు జరిగిన చైనా- పాకిస్తాన్ సరిహద్దు ఒప్పందం పట్ల సోవియెట్ యూనియన్ అసమ్మతి ప్రకటించిందని ప్రధాని నెహ్రూ నేడు ఇక్కడ వెల్లడించారు.

శ్రీ నెహ్రూ ఇక్కడ రాష్ట్రపాలన పక్షాల సమావేశంలో ప్రసంగిస్తూ తటస్థ విదేశాలన్నీ సమర్థించారు ఉభయ దేశాలకు చెందిన రాజ్యాలతో ఇండియా స్నేహంగా ఉండుటకు ఈ విధానం తోడ్పడిందని ఆయన వివరించారు

రష్యా కమ్యూనిస్టు దేశమైనప్పటికీ సరిహద్దు ఒప్పందం గురించి పాకిస్తాన్ చైనాలు సంతకాలు చేయు తున్న సమయంలో తాము ఆ ఒప్పందాన్ని అమోదించి జాలరని చైనాకు చెప్పిందని ఉదాహరణగా శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

BUT! NEVER WITH OUR CROCKERY
modern addition in our range



Bawa POTTERIES
Manufacturers of fine crockery

దేశ పురోభివృద్ధికి ఇతోధికంగా కృషిచేస్తున్నాము

డిస్ట్రిబ్యూటర్లు-ప్రొప్రయిటరు
బావా గ్లాస్ అండ్ క్రాకరీస్ (ప్ర.లి.)
అబిడ్‌రోడ్, హైదరాబాద్
ఫోన్: 35527
దేశమంతటా బ్రాంచీలు గలవు

క్రాకరీ
గాజుసామాన్లు
కిటికీ అద్దాలు
ప్లైవుడ్
హార్డ్-సాఫ్ట్ బోర్డులు

పంచాంగం

గురువారం

21-3-1963

శ్రీ శుభకృత్ సంవత్సర ఫాల్గుణ బహుళ పక్షాదశి తెల్లవారు జాము 5-6 వరకు ఉత్తరాషాఢ వరకు 12-48 వరకు వర్జ్యం సాయింత్రం 4-41 మొదలు 6-14 వరకు

వ్యాపారులకు :- వెండి బంగారాలు అమ్ముట లాభం ప్రతిపాదనాలు తేలి, నూనెలు తెలి కందులు ధరలు పెరుగు అవకాశములున్నవి

రైతులకు :- చెట్లునాటుటకు, కోతలకు, గట్లు సవరించుటకు మంచిది

మంచి చెడలు :- సంఘ రాజకీయాలకు వేదాంత విచారణలకు జాకీలు వసూలు వరచుటకు, వృతి వ్యాపారాలకు అధికారుల దర్శనమునకు, ప్రయాణాలకు, రాజీ పరిష్కారాలకు అనుకూలము

అదృష్ట సంఖ్యలు :- 3-2-8

ఆంధ్రభూమి

గురువారం మార్చి 21. 63

ఆర్థిక, ద్రవ్య విధానాల అయోమయం

మొరార్జీ దేశాయ్‌గారి కొత్త

బడ్జెటు జాతియొక్క దృఢ సంకల్పాన్ని, ధైర్యాన్ని సూచిస్తున్నదన్నారు ప్రధాని నెహ్రూ. విదేశాల వారు యీ బడ్జెటు ద్వారా మన విజ్ఞతనూ అర్థం చేసుకుంటున్నారట; నిజమే కావచ్చు. విదేశీ ప్రభుత్వాల వాడి నిదానం యిక్కడి సామాన్య ప్రజల కంటె ప్రధాని నెహ్రూకు సహజంగా ఎక్కువ తెలుస్తుంది. దూరపు కొండలు మనుషులు అన్నట్టు విదేశాల వారికి అలాగే అనిపించవచ్చు. కాని యిక్కడి సామాన్య, మధ్య తరగతి ప్రజలు మాత్రం కొత్త బడ్జెటు చూసి నిస్పృహతో చతికిలపడి పోయారు. సంపన్నులైన వాణిజ్య, పారిశ్రామికవర్గాల వారు సైతం కంగారు పడుతున్నారు. "సూపర్ ప్రాఫిట్" పన్ను ధర్మమా అని కొత్త పెట్టుబడులు వాణిజ్యంలోకి వచ్చే అవకాశం లేదని భయపడుతున్నారు.

ఒకటి మాత్రం అంగీకరించాలి: మొరారీ కొత్త పన్నుల విధింపులో ఒక పద్ధతిని గాని, విధానాన్ని గాని నిర్దిష్టమైన ఆర్థిక సిద్ధాంతాలనుగాని అనుసరించ లేదు. ఎడా పెడా ముందూ వెనుకా విజృంభించి పన్నుల వర్షం కురిపించి వేశారు. ఇది సోషలిస్టు బడ్జెటు కాదు: క్యాపిటలిస్టు బడ్జెటు కాదు. ఇది ఏ రకం బడెటో, దీని వెనుక నున్న ఆర్థిక సిద్ధాంతా లేమిటో ఎవరికీ అంతుచిక్కడం లేదు. పోలీసు లాఠీ చార్జీవలె దొరికిన వారి నందరినీ మొత్తడం జరిగింది.

అందుకే కాంగ్రెస్ పార్టి మెంటరీ పార్టిలోనే బడెటు పైన తీవ్ర విమర్శ బయలు దేరింది. ప్రజలచేత బలవంతంగా కనుగుడు పైకి వచ్చేటట్టు పొదువు చేయించడానికి పూనుకున్న మొరార్జీ, ప్రభుత్వం చేస్తున్న వృథా ఖర్చు గురించి అసలు ఆలోచించ లేదు కడచిన రెండేళ్లలోనూ సివిల్ పద్దు కింద ఖర్చు 166 కోట్ల రూపాయిలు పెరిగిందని శ్రీ మహావీర త్యాగి అన్నారు అలాంటి ఖర్చును తగ్గించడానికి మార్గాలే లేవా? కేంద్ర ప్రభుత్వ యంత్రాంగం అనవేది మహారణ్య కారణ్యం వలె అపారంగా పెరిగి పోయిందని నెహ్రూయే అంగీకరించారు ఒక్క పానింగ్ కమిషన్ శాఖలోనే 229గురు ఆఫీసర్లూ 576గురు ఉద్యోగులూ 246 గురు బంట్రోతులూ ఉన్నారట! చిన్నా పెద్దా అంతా కలిపి వెయ్యి మందికి పైగా ఉన్నారన్న మాట! వీరంతా కాక ప్లానింగు శాఖ వేరే ఉంది. అందులో ఎన్నివేల మంది ఉన్నారో!

అపారమైన యీ సిబ్బందీ వాహిని యింకా పెరుగుతున్నది. అంచేత ఎన్ని పన్నులు వేసినా డబ్బు చాలడంలేదు ఆశ్చర్య మేముంది?

ఇప్పుడు దేశమున్న ఆర్థిక స్థితిలో అధికోత్పత్తికి తోడ్పడని వ్యయం ఎందుకూ కొరగాని వృథా ఖర్చు "సోషలిస్టు వ్యవస్థ" అని ఘనంగా చీటీ అంటించినంత మాత్రాన అసలు స్వరూపం మారిపోదు. జాతీయాదాయం నూటికి 75పాళ్లు సుమారు వంద కుటుంబాల జేబులలోకి పోతున్నదని కేంద్ర ప్రభుత్వమే అగీకరించింది. అలాఎందుకు జరుగుతున్నదా అని ఆశ్చర్యపడి ఒక దర్యాప్తు కమిటీ వేసింది. ఆ కమిటీ నివేదిక ఏమైందో అంతా పరమ రహస్యం.

ఇది ఎంత అత్యవసర పరిస్థితి అయినా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక ద్రవ్య విధానాలు దేశం యొక్క ఆర్థిక వ్యవస్థను బలహీన పరుస్తున్నాయి. పారిశ్రామికోత్పత్తి తగ్గిపోతున్నది. ప్రజల కొనుగోలు శక్తి క్షీణిస్తున్నది. ఆ రెండూ మంచి లక్షణాలు కావు. ఉత్పత్తిని పెంచడం ఆరోగ్యకరంగాని ప్రజల కొనుగోలు శక్తిని తగ్గించి వస్తువుల వినిమయాన్ని అరికడితే ముమ్మందు ఆర్థిక వ్యవస్థ యింకా గోతిలో పడుతుంది. ఆర్థికవేత్త కీన్సు సిద్ధాంతాలు నేడు చెల్లవనుకోవడం పొరపాటు రూజ్వెల్టు కాలంలో అమెరికాలో ఏర్పడిన ఆర్థిక మాంద్యాన్ని ఎదుర్కోవడానికి ప్రజల కొనుగోలు శక్తిని ముందు పెంచారు అప్పటి నుండి వేటి పశ్చిమ జర్మనీ. జపాన్ వంటి దేశాలు అనుసరించిన విధానాలు పరిశీలించినా ఒకటే సత్యం రుజువవుతుంది: ఉత్పత్తి పెరిగి పారిశ్రామికాభివృద్ధి జరగాలంటే, కృత్రిమంగానైనా ముందు ప్రజల కొనుగోలు శక్తిని పెంచాలి. లోటు బడెటులు అన్ని వేళలలోనూ చెడదనుకోవడం అవివేకం. రక్షణావసరాలను చూసుకుంటూనే జర్మనీ జపాన్ మొదలైన దేశాలు "సమృద్ధి ఆర్థికవ్యవస్థ"ను సాధించాయి. స్వాతంత్ర్యంవచ్చి పదిహేనేళ్లు గడిచినా. మన ఆర్థిక, ద్రవ్య విధానాలింకా అయోమయంలో పడి కొట్టుకుంటున్నాయి. విదేశాల నుండి దొరికినంత రుణం సంపాదించడం దేశంలో పన్నులు ఎక్కువ వేయడం— అన్ని కలిపి నిరర్థకమైన మార్గాలలో ఖర్చు పెట్టడం తప్ప మన ఢిల్లీ అధినేతలకు మరొకటి తెలియడం లేదు. యుద్ధానంతరం స్మశానంగా మారిపోయిన పశ్చిమ జర్మనీ ప దేళ్ల లో ఆశ్చర్యకరంగా కోలుకుని మనవంటి బడుగు దేశాలకు కోట్ల కొద్దీ రుణం కూడా యిస్తోంది. అక్కడ సామాన్యుడి కొనుగోలుశక్తి ఊహాతీతంగా పెరిగింది. కేంద్రంలో అధినేతలు తమ ఆర్థిక ద్రవ్య విధానాలను పునః పరిశీలన చెయ్యాలి: అంతేగాని డబ్బు కావలసినప్పుడల్లా ఎక్కువ పన్నులు వేసేస్తే అన్ని చక్కబడుతాయనుకోవడం పనితనం: ముమ్మందు ప్రమాదకరం.

రాజకీయ పర్యావలోకనం

శాసన సభల చర్చల సమీక్ష

[ఆంధ్రప్రదేశ్ శాసనసభ క్రిందటి వారం పంచాయతీ రాజ్యం. స్థానిక అభివృద్ధి విద్య ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖల తాలూకు గ్రాంట్లను ఆమోదించింది]

సమాజ వికాసశాఖ

రాష్ట్రంలో సమాజ వికాస పంచాయతీరాజ్య కార్యక్రమాల నిర్వహణను గురించి జరిగిన చర్చ సందర్భంలో ప్రశంసలూ విమర్శలూ రెండూ వినవచ్చాయి ఆ కార్యక్రమం జిల్లాలలోనూ గ్రామాలలోనూ రాజకీయాలకు అతీతమైనదన్న విమర్శ ప్రధానమయినది. గ్రామాలలో కొత్తగా వెలబోల్పిన గ్రామ పంచాయితీలు దళం రాజకీయ ప్రయోజనాలకు వినియోగించుకోవడం జరుగుతున్నదనీ కమ్యూనిస్టులకు ఆ దళంలో సభ్యత్వం నిరాకరించబడుతున్నదనీ కూడ విమర్శలు వచ్చాయి పంచాయతీ రాజ్య సంస్థలు మరొక ప్రభుత్వ శాఖవలె నడుస్తున్నాయని కూడ ఆరోపించబడింది

పంచాయితీసంస్థలలో రాజకీయాలు

ఈ విమర్శలు—ముఖ్యంగా మొట్టమొదటిది-కొత్తదికాదు ఆ సంస్థలను రాజకీయాల ప్రాబల్యంనుంచి తప్పించాలంటే అందుకు బాధ్యత అన్నిరాజకీయ పక్షాలమీద ఉన్నది రాజకీయ విభేదాలు ఆసంస్థలోకి ప్రవేశించకూడదని డాక్టర్ చెన్నారెడ్డి నైతం ఎంతోపట్టుదలతో ఉన్నారు ఈదుర్లక్షణం లోగడ చాలా ప్రబలంగాఉంది గాని ఇప్పుడు కొంచెం తగ్గుముఖంలో ఉన్నదనే చెప్పాలి. 1934 జూలైలో శాసనసభా సభ్యత్వమైనా లేక పంచాయితీరాజ్య సంస్థలలో ఎన్నిక ద్వారా కాకపోవడమనేది వులనో రెండింటిలో ఏదో ఒకదానిని ఎంచుకోవలసి వస్తుంది తద్వారా యీ సంస్థలపై రాజకీయాల ప్రభావం ఎక్కువ ఉండక పోవచ్చు

గ్రామ పంచాయితీలు దళం నుంచి కమ్యూనిస్టుల మినహాయింపు విషయం చూస్తే గ్రామంలోని పరిస్థితులు అందరికీ ఎటి మినహాయింపు లేకుండా తేలుకుంటున్నప్పుడు కమ్యూనిస్టులను మినహాయించి అవకాశం లేదు జాతీయ రక్షణ కృషిని విశేషంచేయడంలోని వివిధ రాజకీయ విజయాల సంసిద్ధతను ప్రదర్శించడానికి గ్రామ పంచాయితీలు దళం పరిశీలనంటేది. కమ్యూనిస్టులు ఆ విషయంలో తమ విధానాన్ని ఎంతవరకు మార్చుకున్నారో తెలుసుకోవడం కష్టం.

పంచాయతీ రాజ్య సంస్థలు సాధించిన భౌతిక విజయాలు ఎక్కువగానే ఉన్నాయి. గ్రామ స్థాయిలో గ్రామ సంస్థలు చెల్లించవలసిన పన్నులన్నింటిని ఆ సంస్థలు వసూలుచేస్తున్నాయా లేదా అన్నది అందుకు ఒక పరీక్ష.

చిన్నతరహా నీటి వనరులను ఎప్పటికప్పుడు సరిచేస్తూ వరదయిన స్థితిలో ఉంచుతున్నారా శ్రమదానాన్ని యువ సేనానాథశాలకు అవసరమైన అంగబలాన్ని సమకూరుస్తున్నారా మంచినీటి పరఫరా బావుల అభివృద్ధి మొదలయిన స్థానిక అభివృద్ధి పనులకు నిర్ణయించిన విధానాలను పరిజ్ఞానంతో సేకరించగలుగుతారా? యిది ఇతర పరీక్షలు

విస్తరణ శాఖ కృషి

పంచాయతీ పరిషత్తులకు సంబంధించి వంతవరకూ వాటి అయావసరాలు విస్తరణ శాఖ నిర్వహించే కృషి మీద ముఖ్యంగా వ్యవసాయాభివృద్ధి సాధించడంమీద-ఆధారపడి ఉన్నాయి రైతులకు అధునిక వ్యవసాయపద్ధతులు అనుసరించేటట్లు ప్రోత్సహించి ఉత్పత్తి పెంపుదలకు తోడ్పడేట్లు చేయవలసి ఉంది సమాజ వికాస కార్యక్రమం సంబంధించినంతవరకూ వయోజన విద్యాకేంద్రాలు గ్రామరేడియో సెట్లు యువజన క్లబ్బుల సంఖ్య పెంపుదల వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి నిర్వహించవలసే కృషినిదర్శనాలు

పంచాయతీ రాజ్య వ్యవస్థలో కొన్ని మార్పులు తలపెట్టినట్లు మంత్రి సూచన ప్రాయంగా తెలియజేశారు జిల్లా పరిషత్తులకు ఎక్కువ అధికారాలు ఇవ్వబడతాయనీ స్థానిక స్వపరిపాలనా ఉద్యోగుల ప్రత్యేక శాఖ ఏర్పాటుచేసే విషయం పరిశీలనలో ఉన్నదనీ ఆయన చెప్పారు. ఇప్పుడు జిల్లాపరిషత్తులు

(మిగతా 4వ పేజీలో

వినాయకుడి వీణ

సి. వి. హెచ్. రావు

బంగారం కంట్రోలుపోయి కార్యాలయం మొన్నటి వరకూ (బొంబాయిలో) రిజర్వు బ్యాంకు భవనంలో ఉండేదట. మొన్న ఆ కార్యాలయాన్ని అక్కడనుండి తరలించివేశారు. ఫిరోజ్‌షా మెహతారోడ్డు (బొంబాయి) లోని "లక్ష్మీ బిల్డింగ్సు"కు మార్చారు. ఎంతో ముచితమైన మార్పు అది. బంగారానికి సంబంధించినదేదైనా "లక్ష్మీ" బిల్డింగ్సులో ఉండాలిగాని వేరొకచోట ఎలా ఉంటుంది? బంగారం అంటే లక్ష్మి అందేక లక్ష్మి లక్ష్మి దగ్గరకు వెళ్ళిపోయింది మనదిఎంత పోషలిస్టు వ్యవస్థ అయినా లక్ష్మి లక్ష్మేకదా! ఆ మాట కొస్తే బొంబాయి నగరం అంతసంపన్న నగరం ఎందుకయింది? ఆ నగరానికి అధిష్ఠాన దేవత మహాలక్ష్మి అక్కడున్న మహాలక్ష్మీ దేవాలయం నగరంలోని కోటీశ్వరులను రక్షిస్తున్నది అంతేకాదు: అక్కడి గుర్రప్పందేల "రేసుకోర్సు" పేరు కూడా "మహాలక్ష్మి"!

* * *

మేలిమి బంగారం ఎవరూ అభరణాలకు వాడకూడదు. పథ్నాలుగుకార్యాలెట్ల వన్నె కంటె ఎక్కువ మించకూడదు. సూక్ష్మంగా ఆలోచిస్తే యీ 14 క్యారెటు ఆనే పంథావెనుక బోలెడంత సంకేతంఉంది. దేశంలోని సాంఘిక ఆర్థిక, రాజకీయ రంగాలలోని విలువలన్నీ 14 క్యారెట్ పాయిలోకి వచ్చేస్తున్నాయి విద్యా ప్రమాణాలు పడిపోయాయి. ప్రభుత్వ సిబ్బందిలో నైతిక విలువల ప్రమాణాలు పడిపోయాయి. ఇవన్నీ ఆలోచించే కాబోలు మొరార్జీగారు యింకొక్క కమిటీ మరి కొన్నాళ్ళు నకిలీ బంగారాన్ని అమలులోనికి తెచ్చారు. పరిపాలనలోనూ అమలులో ఉన్న విలువలతోనూ సమన్వయం కుదరక బంగారం ఒక్కటే అలా వేరుగా ఉంటే ఎలాగ?

ఇంతెందుకు-కాంగ్రెస్ పార్టీలోని సాధారణ సభ్యులను చేర్చుకోవడం కూడా యిప్పుడు "14 క్యారెట్లు" సాయికి పరిమితం అవాంఛనీయ వ్యక్తులకు సభ్యత్వం దొరకడమేగాక, "బోగస్ సభ్యులు"—అనగా "ఉత్తుత్తి సభ్యులు"-అసంఖ్యాకంగా వచ్చేస్తున్నారట. గుజరాత్‌లోనూ బీహారులోనూ యీ "ఉత్తుత్తి సభ్యుల" సంఖ్యా సమస్య తీవ్రరూపం దాల్చేసరికి అధిష్ఠానవర్గానికి పంచెయ్యాలో తోచక ఒక ప్రత్యేక దర్యాప్తు కమిటీని వేసింది. పైశమాంతుడు ఎలాగైనా కుళాగ్రబుద్ధి. ఒక సమస్య అర్థంటుగా పరిష్కారానికివచ్చే సరికి అనంతం ఒక కమిటీని వేసేసి, ఉత్తరప్రతిపత్తిలో యిరుకలో తలదూర్చేసుకుంటుంది. సమస్యలనుండి పారిపోవడం కూడా ఒక పరిష్కార మార్గమేకదా!

* * *

కాంగ్రెసులో బోగస్ సభ్యుల సమస్య యీబాటిదికాదు. స్వాతంత్ర్యానికి పూర్వం నాటినుండీ ఉంది. అప్పుడప్పుడు చర్చలకు వచ్చినా, ఎవరుచేపేది ఏమీలేదుకనుక యథేచ్ఛగా కొనసాగుతూంటుంది ఆ మధ్యనే ఢిల్లీలో "సంతానం కమిటీ" యీ ఫిర్యాదును పరిశీలించి పెద్ద నివేదిక తయారుచేసింది. అది ఏమైందో తెలియదు: మళ్ళీ యింకొక్క కమిటీ మరి కొన్నాళ్ళు అధిష్ఠానవర్గం పోయిగా యీ సమస్యను మరిచిపోవచ్చు.

పులిమీద పుట్రి అన్నట్టు-ఉత్తుత్తి సభ్యుల రంగి చాలదన్నట్లు యిటీవల మూక ఉమ్మడిగా యితర పార్టీలనుండి సభ్యులువచ్చి కాంగ్రెసులో చేరిపోతున్నారు. అలాంటి అవాంఛనీయవ్యక్తులు రావడం సంస్థకు క్షేమం కాదని పెద్దలు కలవరపడుతున్నారట కాని. ఎలా నిరోధించడం? కాంగ్రెసే అవేది ఒక మహాతీర్థం వంటిది: అందులో అందరికీ చోటున్నది. వ్యూహదళ నిరంకుశత్వానికి అలవాటుపడిన జమీందార్లూ మత దురహంకారులూ. కులతత్వవాదులూ, కమ్యూనిస్టులూ, క్యాపిటలిస్టులూ-అందరికీ స్వాగతం లభిస్తుంది అంటేక ఎవరిని నిరోధించడం? ఎందుకు నిరోధించడం? "లోటెనదులు ధనస్కోటిలో కలిసె" అనే శ్యాగయ్య కృతిలో అన్నిపార్టీలూ చివర కాంగ్రెసులో కలిసిపోయే సుదినం రావచ్చు అప్పుడు మన ప్రజాస్వామ్యానికి పరిపూర్ణత సిద్ధిస్తుంది.

* * *

కమ్యూనిస్టులు అసంఖ్యాకంగా వచ్చి కాంగ్రెసులో చేరిపోతున్నారని కొందరు కాంగ్రెస్ పెద్దలకు ఆందోళనగా ఉంది. అలా లోపలకు ప్రవేశించి పార్టీని చేజిక్కించుకుంటారేమోనని వారి భయం. కాని మరికొందరు పెద్దలే కమ్యూనిస్టులను పోత్సహించి, తీసుకువచ్చి కాంగ్రెస్ పార్టిలో చేరుస్తున్నారు. ఒకానొక

(మిగతా 8వ కాలంలో)

దివ్యతా చేవ్యథ్వ

సుందరం రోజూ రాత్రిళ్ళు రెండు మూడు గంటల ఎలుకల వేటలో కాలం గడుపుతాడు. "ఈ వారం రోజులూ అయినా గదిలో తిరుగాడే ఎలుకల వేటమాని కడుపులో పరుగెత్తే ఎలుకల సంగతేమో చూడు" అన్నాను.

"ఏం వారాలో ఏం దినాలో ఎన్నని గుర్తు పెటుకొని చావనూ! ఒక రోజు దోమల దినం మరు రోజు ఈగల దినం గ్రామాలలోమిడతలదినం. పిచుకలదినం. పందికొక్కులదినాలు కూడా మొదలు పెడితే బావుండును వాటికి పండిన పంటంతా ఆహుతి అయిపోకుండా మన కడుపులకు కాస్తయినా మిగులుతుంది అన్నాడు సుందరం.

అసలు ఈ దినోత్సవాలకి వారోత్సవాలకి సంవత్సరానికున్న మూడువందల అరవై రోజులు సరిపోయేటట్టుకనపడడం లేదు.

"భోని గంటోత్సవాలు నిముషోత్సవాలు క్షణోత్సవాలు చేస్తే బోలెడంత కాలం మిగులు" అని సుందరం సలహా.

ఎంత మంది ఎంత చిమక్కువ్వాన్నా తప్పదుమరి ఇన్ని రకాల బాధలూ మనల్ని పీడిస్తున్నమాట వాస్తవం వాటన్నింటినుంచినిము పొందాల్సిన అవసరం ఇవానికి ఎంతైనా ఉందంది చివరికి అనిపిస్తోంది అసలు లేని బాధలు ఒకటి రెండన్నా ఉంటే వాటి కోసం ఆనంద దినోత్సవాలు చేసుకుంటే బావుండునని ఎక్కడలెక్కకి ఒకటే అరా కూడా ఆగు పించడం లేదు బుద్ధభగవానుడు ఎనరినో అడిగినట్టు "తల్లిబాధ దుఃఖం లేని వాళ్ళ దగ్గర చాకిడు శారి ధాన్యం తెమ్మనట్టుగా" ఉంది. మరి ఆ దుఃఖిత స్త్రీ తేగలిగిందా? దానికే దీనికే సంబంధం ఏమిటంటారేమో! అని మానసికమైన బాధలు, ఆత్మికమైన విషాదాలు అయితే. ఇవి దైహికమైన బాధలు, ఈతి బాధలు

ఒకసారి చిత్రభట్టణం వెళుతుండగా రైలులో అన్నం తెప్పించుకు తినబుద్ధి కాక సుందరం తలకి మఫ్లర్ చుట్టుకుని పెట్టెవానుకుని కునుకు తీస్తున్నాడట పక్కనే కూర్చున్న అరవైఏళ్ళ పైబడ్డ పెద్ద మనిషి, వెంట తెచ్చుకున్న పొట్లం విప్పి మినపరొట్టె తింటూ "వాయనా జీవుడ్ని అలా ఆకలితో హింసించడం పాపం. ఇంద. కాస్త మా మినపరొట్టయినా తిను" అని బలవంతంచేసి పెట్టాడట.

ఇంతకీ చెప్పొచ్చిందేమిటంటే చాలా మంది జనం చేసేదిలేక కేవలం నిస్పృహాయంగా పాపం పగాట కట్టుకుంటున్నారు. ఇహలోకంలో తిన డానికి తిండిలేక ఉసూరు మంటూ పెద్ద పాప మూటను సంపాదిస్తున్నారు. పరలోకం అంటూ ఉంటే పాపం వాళ్ళ నామూట అక్కడ మరింత పెన్ని కడగండ్ల పాలు చేస్తుందో కదా!

"ఆకలిబాధ వాకు తెలిసినంత బాగా మరెవరికీ తెలుసు? పదైనా పొరపాటు చేస్తే మా మెతత్వన్ను కటిక ఉపవాసాలు చేయించేది. ఆకలిగొన్న మానవుడికి ఆకలి గొన్న సింహానికి ప్రభేదనలో తేడా ఉండదేమో కాని. మనోభావంలో మాత్రం యిసుమంతయినా తేడా ఉండిదు." ఉంటున్నాడు సుందరం

కాదా మరి మరొకటి మరొకటివా! ఆకలి లోపల కరకర లాడించేసుంటే వారి ముఖంలో ధైర్యం, నీరవం పడుగు పేకల్లాగా అలుముకుపోయి మానవాహారంపోయి మరోలడన లేవో మొలుచుకొచ్చేస్తాయి. గుక్కెడు గంజికి కూడ గతిలేని వాళ్ళదాకా ఎందుకు? పొద్దుటే కడుపునిండా అన్నం తిని వెళ్ళిన పిల్లలు సాయంత్రం ఆకలితో ఇంటికొచ్చేటప్పటికి తినడానికి ఏ వండో ఏ టిఫినో లేకపోతే వాళ్ళకెంత హాతం చేస్తారు? పిల్లలే ఎందుకు? ఆఫీసులకు పోయి పగలల్లా పనిచేసుకువచ్చే వాళ్ళు ఇంటికి రాగానే కడుపులో వేసుకోవడానికి ఏమీ లేకపోతే వారి అవకారం చూడాలి అప్పుడు!

నిన్న కట్టిన బట్టే ఇవాళికి కూడా ఉంచుకోవచ్చు జాగ్రత్తగా వాడుకుని మరో సంవత్సరం వరకూ కట్టుకోవచ్చు కాని ఆకలికి? నిన్న తిన్న తిండి మళ్ళీ ఇవాళ ఎలా తినగలం! ఎప్పుడు తిన్నది అప్పుడే ఒకసారి తినేసిన దానిని మళ్ళీ తిన లేము కదా! అందుకే సుందరం వేదాంత సూత్రాలా తెలుకాడు అస్తమానం "పోయేటప్పుడు వెంట ఏమీ రాదు. చివరికిమనకు మిగిలేది కడుపుకు ఇంత తిన్నామన్న తృప్తి కంటతో ఇంత చూశామన్న తృప్తే"అని

—(రమాదేవి)

పరిశ్రమల మంత్రి సమాధానం

(1వ పేజీ తరువాయి)

ఫలా చేయడానికి ప్రభుత్వం చర్యలు గైకొంటున్నదనీ, అయన అన్నారు

విద్యుచ్ఛక్తి కొరత కారణంగా పరిశ్రమలు నెలకొల్పడానికి ఎవరూ సంసిద్ధులు కావడం లేదనే అభిప్రాయాన్ని ఆయన ఖండించారు.

పరిశ్రమలకు కేటాయింపు

అత్యవసర పరిస్థితి కారణంగా పరిశ్రమలకు తక్కువ కేటాయించవలసి వచ్చినందుకు మంత్రి విచారం వ్యక్తం చేసారు రక్షణ వస్తువుల ఉత్పత్తిలో నియగ్నమైన సంస్థలకు ప్రత్యేక సదుపాయాలు కలుగచేస్తామని ఆయన అన్నారు.

కేంద్ర ప్రభుత్వం నిర్మించవలసిన అణువిద్యుచ్ఛక్తి కేంద్రాన్ని మన రాష్ట్రంలోనే నెలకొల్పగలదనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేసారు

ప్రాగాటూల్స్ కార్పొరేషన్ విస్తరణ

ప్రాగాటూల్స్ కార్పొరేషన్ విస్తరణ కార్యక్రమాన్ని వదలి వేసారనడం యథార్థం కాదని ఆయన అన్నారు

సింథటిక్ డ్రగ్ ఫ్యాక్టరీ సమీపంలోని కూటమి లివద్ద స్థలాన్ని లభించేయవలసినదని కార్పొరేషను కోరినదని రైలు మార్గానికి అది దగ్గరలో ఉంటుందనీ ఆయన అన్నారు

మౌలాలీ వద్ద స్థలానికి బదులు కూకటపల్లి వద్దగల సలాన్నే లభింపచేయడానికి విజ్ఞప్తి చేసినట్టు మంత్రి తెలిపారు యూనియను సమ్మతి పై నే కార్పొరేషన్‌లో ఉద్యోగులను తొలగించడం జరిగినదని ఆయన అన్నారు

ఆజామ్‌జాహిమిల్స్‌కు ఇటీవల పత్తి కొరత ఏర్పడిందని ఆయన అన్నారు ఆజామ్‌జాహిమిల్స్ మేనేజింగు డైరెక్టరుగా నియామకమైన మూతన అధికారి ఆ విషయాలను చక్కదిద్దుతున్నారని ఆయన అన్నారు.

మేనేజింగు డైరెక్టర్ కార్యాలయాలు

ప్రభుత్వ రంగంలో పరిశ్రమల మేనేజింగ్ డైరెక్టరులు వీలయినంతవరకు పని జరిగే కేంద్రాలలోనే ఉండి తమ విధులను నిర్వర్తించాలని ప్రభుత్వం ఆదేశించినదని ఆయన అన్నారు నగరంలోఉన్న కొంతమంది మేనేజింగ్ డైరెక్టర్లు కార్యాలయాలకు వారివారి కేంద్రాలకు అధ్యక్షత భావిలో తరలించడం జరుగుతుందని ఆయన అన్నారు.

స్వర్ణకారులకు పునరావాసం

జంటనగరాలలో నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కేటాయించిన సొమ్ము నుండి రెండున్నర లక్షల రూపాయలు స్వర్ణకారుల పునరావాసానికి మళ్ళించినట్టు ఆయన తెలిపారు.

ఇండియన్ ఎయిర్ వేస్ కార్పొరేషన్‌కు చెందిన ఓవర్ హోలింగ్ కేంద్రాన్ని బేగంపేట నుండి బొంబాయికి మార్చే ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రం తెలుపుతుందనీ, పౌర విమాన శాఖ మంత్రి శ్రీ అహ్మద్ మొహియుద్దీన్ ఈ విషయంలో ఆసక్తి చూపుతారని తాను ఆశిస్తున్నానని మంత్రి అన్నారు

చేనేత సహకార సంఘాలు

మర మగ్గాలవల్ల పారిశ్రామికులకు అధిక వేతనాలు లభ్యమవుతాయి కాబట్టి మరమగ్గాల ఉపయోగించడానికి చేనేత సహకార సంఘాలకు అనుమతించే విషయంపై ప్రభుత్వం పరిశీలిస్తున్నదని తుది నిర్ణయం ఇంకా గైకొనలేదని ఆయన అన్నారు.

మంత్రి సమాధానంఇచ్చిన అనంతరం కోత తీర్మానాలకు తిరస్కరించగా పరిశ్రమల శాఖ పద్దులను సభ ఆమోదించింది

ప్రారిశ్రామికాభివృద్ధి

రాష్ట్రంలో నెలకొల్పదగు పరిశ్రమలపై నిర్దిష్ట వివరాలను సేకరించడం పరిశీలన జరపడంద్వారా పారిశ్రామికాభివృద్ధికి కృషి చేయవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్నదని ఇంతకు పూర్వం చర్చను ముగిస్తూ శ్రీ ఎ.సర్వేశ్వర రావు (కమ్యూ) అన్నారు.

సహకార సంఘాలలో చేరని చెక్కుమంది చేనేత పారిశ్రామికులను సహకార సంఘాలలో చేర్చడానికి ప్రత్యేక చర్యలు గైకొనాలని ఆయన విజ్ఞప్తి చేసారు. ప్రస్తుతం విడివిడిగా ఉన్న ఆంధ్ర తెలంగాణా ప్రాంతాల చేనేత పారిశ్రామిక ఎపెక్స్ సంఘాలను వీలయినంత త్వరలోని విలీనంచేయాలని ఆయన అన్నారు.

నూలు మొదలైన వస్తువుల ధరలు పెరగడంవల్ల చేనేత పారిశ్రామికులు కష్టాలకుగురైనారని ఆయన అన్నారు చేనేత పరిశ్రమకు వలసిన వస్తువులు, సరఫరా మైన ధరలకు సరఫరా అయ్యేటట్లు ప్రభుత్వంచూడాలని ఆయన అన్నారు

రు. 2 కోట్ల విలువగల చేనేతవస్త్రం నిల్వ ఉండడంవల్ల ఆందోళన వ్యక్తం చేస్తూ, చేనేత వస్త్రంపై రిబేటుమ రద్దు చేస్తే తీవ్రపరిణామాలు సంభవించగల పని ఆయన అన్నారు.

అసెంబ్లీలో మోటారు వాహనాల పన్నుల పద్దు ప్రతిపాదన

ఆంధ్రభూమి ప్రతినిధి

హైదరాబాదు. మార్చి 20

రాష్ట్ర అసెంబ్లీలో కార్మిక రవాణా శాఖల మంత్రి శ్రీ వి. వి గురుమూర్తి నేడు మోటారు వాహనాల పన్నుకు సంబంధించిన పద్దును ప్రతిపాదించారు.

ఈ పద్దుక్రింద 1963 - 64 సంవత్సరానికి బడ్జెటు అంచనాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

మంజూరు చేసిన

గ్రాంటు రు. 1 06 99,100

చార్జీ చేసిన మొత్తం రు. 19,12 800

వెరసి మొత్తం రు. 1,26,11,400

రాష్ట్రంలో మోటారు బండ్ల పరిశీలనా యంత్రాంగానికి ఈ దిగువ చట్టాలను వాటి క్రింద చేసిన నియమాలను అమలు జరపటానికి అయ్యే వ్యయంతోసం ఈ గ్రాంటు వుద్దేశించబడింది.

[1] 1931 ఆంధ్ర ప్రదేశ్ [ఆంధ్రప్రాంతపు] మోటారుబండ్ల పన్ను చట్టం.

[2] 1956 ఆంధ్ర ప్రదేశ్ [తెలంగాణా ప్రాంతపు] మోటారు బండ్ల పన్ను చట్టం.

[3] 1952 ఆంధ్రప్రదేశ్ మోటారు బండ్ల [ప్రయాణీకుల సరకుల పన్ను] చట్టం.

ఈ పద్దు క్రింద దిగువ తెలిపిన ఖర్చులుంటాయి.

[ఎ]వసూలు ఖర్చులు.....[బి]మోటారు బండ తనిఖీలు. 2 15 000, [సి] స్థానిక సంస్థలకు పరిహారం రు. 1.13 75,200 [డి] ఇతర ఖర్చులు రు. 10 15 400, [ఇ] 39/38 పోలీసు అన్న పెద్దపద్దు మంచి బదిలీ రు 5,600 వెరసి మొత్తం రు 1,26.11,400

ఇక ఈ పద్దుకు సంబంధించిన కొన్ని ముఖ్యాంశాలను వివరిస్తాను,

ఈ శాఖకు వాలీబా పన్నుల రూపంలో రు 3 85 00,000లు వర్తిట్లు పరిశీలిట్లు లైసెన్సులు మొదలైనవి జారీ చేయడానికి పునరుద్ధరించడానికిగాను యజమానుల నుంచి రుసుములరూపంలో రు 46 00,000ల రాబడి లభిస్తున్నది వాలీబా మొత్తం రాబడి రు. 4,80,00 000లుకాగా యావత్తు సిబ్బందిఅయ్యే ఖర్చు రు. 10,11,982లు ఈ ఖర్చు మొత్తం రాబడిలో రెండు శాతం మాత్రమే.

స్థానిక సంస్థలకు పరిహారం

మోటారు బండ్లపై పన్నుల మూలంగా లభించే నికరపు రాబడిలో అధిక భాగం స్థానిక సంస్థలకు చెల్లించబడుతున్నది. ఆంధ్ర ప్రాంతంలో మోటారుబండ్లకు లైసెన్సులుమంజూరు చేసినందుకు వసూలు చేసే రుసుముల మూలంగాను. మోటారు బండ్లపై మంశాలు విధించడం మూలంగాను లభించే ఆదాయం పోవడం వల్ల పరిహారంగా బాటికి ఈ మొత్తం చెల్లించబడుతున్నది. ఇందులోసం 1963-64 బడ్జెటు అంచనాలలో రు 19 లక్షల మొత్తం కేటాయించబడింది. 1963-64 రాష్ట్ర మండలి పంచాయతీ సమితులకు రు 91, 85 400ల మొత్తం జిల్లా పరిషత్తులకు రు.8 89,800ల మొత్తం సహాయక గ్రాంటుగా మంజూరు చేయడం జరిగింది ఈ మొత్తాలు ప్

ఇండియాపై పగ సాధించడమే కరాచీ, పెకింగ్‌ల ఆంతర్యం

పాకిస్తాన్, చైనా సరిహద్దు ఒప్పందంపై భారత ప్రభుత్వ కరపత్రం

న్యూఢిల్లీ మార్చి 20 (పి. టి. ఐ.)

ఇండియా పై పగసాధించడమే చైనా, పాకిస్తాన్ దేశాల సరిహద్దు ఒప్పందంలోని ఆంతర్యమని భారత ప్రభుత్వం ప్రకటించింది.

భారత ప్రభుత్వం నిన్న ప్రకటించిన కరపత్రంలో ఇంకా ఇలా పేర్కొన్నారు: "పటాలలో చూపిన సరిహద్దు రేఖలమా అనూహ్యానంగానూ, సంప్రదాయ సిద్ధంగానూ, వస్తున్న నిదర్శనాలను ఆధారాన్నిపక్కకు నెట్టివేసి సరిహద్దు పునర్వ్యవస్థీకరణ అవసరమనే చైనా అభిప్రాయాన్ని కరాచీ ఆమోదించింది.

అనూహ్యానంగానూ సంప్రదాయసిద్ధంగానూ వస్తున్న రేఖ పాక్షికపద్ధతిపై నే మూతన సరిహద్దుకేరయం జరిగినదని చెప్పి సర్వటికీ భౌగోళిక అంశాలను వేటినీ పాటించకుండా హఠాత్తుగా ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి దుమికించి వేస్తూ తమ కిష్టవచ్చిన రీతిలో సరిహద్దు నిర్ణయించారు."

కొత్తగా జరిగిన సరిహద్దు రేఖ నిర్ణయ ఫలితంగా భారత భూభాగం చైనాకు దత్తమవడాన్ని ప్రసావిస్తూ సంప్రదాయ సిద్ధమైన సరిహద్దుకు దక్షిణాన గల భారత భూభాగంలో 2740 చదరపు మైళ్ళ ప్రాంతాన్ని పాకిస్తాన్ చైనాకు ధారదత్తం చేసిందని కరపత్రంలో పేర్కొన్నారు.

ఈ ఒప్పందంలో మినహాయింపులు పేర్కొన్నప్పటికీ కొత్తగా పొందిన ఈ ప్రాంతంలో అఫిల్ పర్వత శ్రేణి నుండి కారకోరమ్ పర్వతశ్రేణి వరకూ చైనా సైనిక స్థావరాలు నిర్మించి రావడానికి స్వేచ్ఛ ఉన్నదనే మన్పష్టమని ఈ కరపత్రంలో పేర్కొన్నారు.

"అధికార పటాలన్నిటిలో చూపిన ప్రకారం కారకోరమ్ కనుమ పశ్చిమాన గల కాశ్మీర్ సరిహద్దు యార్కండ్, హుంజానదుల ఉపనదులను విభజించే నీటివాలు పొడుగునా పోతుంది. కిలిక్, మింటాల్, కర్చవాయ్ పాస్లీక్, ఖున్జేరాబ్ కనుమల పొడుగునా ఇది పోతుంది. అక్కడ కారకోరమ్ కనుమకు పోతుంది. సంప్రదాయ సిద్ధంగాను అనూహ్యానంగానూ వస్తున్న సరిహద్దు ఇది" అని ఈ కరపత్రంలో పేర్కొన్నారు.

భారత చైనా అధికారుల మధ్య 1960 లో జరిగిన సంప్రదింపులలో చైనావారు ఒక పటాన్ని దాఖలు చేశారనిసంప్రదాయసిద్ధమైన సరిహద్దుకు దక్షిణాన గల ప్రాంతంగుండా సరిహద్దురేఖ పోయినట్టు వారు చూపారని. ఈ కరపత్రంలో పేర్కొన్నారు దీని ప్రకారం సుమారు 8,700 చదరపు మైళ్లు కాశ్మీర్ భూభాగం తమకు చెందాలని వారు వాదించారు. ఆ ప్రాంతం భారతదేశం అధీనంలో లేదు కాబట్టి ఈ విషయంపై చర్చించడానికి చైనా వారు నిరాకరించారని ఈ కరపత్రంలో పేర్కొన్నారు.

లిబియా ప్రధానిగా డాక్టరు ముహియుద్దీన్ ఫికినీ నియామకం

ట్రిపోలి, (లిబియా) మార్చి 20 (రాయిటర్)

డాక్టరు ముహియుద్దీన్ ఫికిని లిబియా ప్రధాన మంత్రిగా విదేశాంగ మంత్రిగా నియుక్తులైనట్లు. లిబియా రాజు ఇదిరిస్ నిన్న రాత్రి ఒక ప్రకటన చేశారు

గోషామహల్ వద్ద స్త్రీ అపహరణ కేసు

ప్రాథమిక విచారణ ప్రారంభం

హైదరాబాదు, మార్చి 20 (ఎ.యస్ యస్.)

గోషామహాల్ వద్ద జరిగిన శ్రీమతి రోషన్ ఖానమ్ అపహరణ కేసు 14వ నగర మేజస్ట్రేటు శ్రీ జమాలుద్దీన్ కోర్టులో ప్రాథమిక విచారణకు వచ్చింది

కేసు దర్యాప్తును గురించి జేగాబజార్ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు మేజస్ట్రేటు అడుగగా, ఇది దారుణమైన నేరమనియు దీనిని దర్యాప్తు కోసం సెంట్రల్ క్రైమ్ స్టేషన్‌కు అప్పగించడం జరిగిందని కోర్టుకు నివేదించారు

ఈ కేసులో నిందితులతరఫున వెయిల్ దరఖాస్తును రేపు పెడతాను

శ్రీమతి రోషన్ ఖానమ్‌ను నిందితులు గత బుధవారం పాడు సాయంత్రం గోషామహాల్ రోడ్డు మీద బలాత్కారంగా అపహరించుకొని పోయారని, అదే రోజు రాత్రి ఉప్పల్ వద్ద ఒక గుడిసెలో నిర్బంధించబడి ఉన్న ఆమెను పోలీసు అసిస్టెంట్ కమిషనర్ శ్రీ రాఘవరెడ్డి వారు కక్షాన పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ పద్మారావు రక్షించారని పోలీసులు తెలిపారు.

బేసిక్ విద్య ప్రత్యేక కమిటీ సిఫార్సులు

కొన్నింటిని అమలు జరిపినట్లు అసెంబ్లీలో విద్యామంత్రి వివరణ

హైదరాబాదు, మార్చి 20 (పి. టి. ఐ)

బేసిక్ విద్య పరిశీలన నిమిత్తం ప్రభుత్వం నియమించిన ప్రత్యేక కమిటీ చేసిన 77 సిఫార్సులలో 18 సిఫార్సులను ఈ పరికే అమలులో పెట్టామని రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు నేడు అసెంబ్లీలో తెలిపారు.

సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన మరో 50 సిఫార్సులను ప్రభుత్వం అంగీకరించిందని, వదింటిని తిరస్కరించిందని బదింటిపై నిర్ణయాలను వాయిదా వేశామని మరో 14 సిఫార్సులు యింకా ప్రభుత్వపరిశీలనలో ఉన్నాయని అన్నారు.

ప్రభుత్వం అంగీకరించిన 30 సిఫార్సులలో, ఉపాధ్యాయులకు శిక్షణ యిప్పించేందుకై ప్రభుత్వం వివరాలతో కూడిన ఒక కార్యక్రమాన్ని రూపొందించాలని. కనీసం బడవ ప్రణాళికాంతాని కన్నా, నిర్బంధ ఉచిత ప్రాథమిక విద్యాప్రణాళికానికి అవసరమైన ఉపాధ్యాయులకు శిక్షణనిచ్చి తయారు చేసేందుకు వీలుగా దీనినిరూపొందించాలని, సమర్థవంతంగా విద్యా పద్ధతిని కొనసాగించేందుకు, మహిళలను యెక్కువ సంఖ్యలో ఉపాధ్యాయ వృత్తిలోకి ఆకర్షించేనిమిత్తం, పాఠశాల ఆర్థిక, విద్యాస్థాయిలలో గట్టి కృషి జరుగాలి. ఒక్కొక్క తరగతిలో ఉపాధ్యాయుడు, విద్యార్థుల సంఖ్య 1:80 నిష్పత్తిలో ఉండటం ఉత్తమం విద్యాశాఖ అధికారులలో ముఖ్యంగా ఉన్నత స్థాయి పదవులలో ఉన్న వారి దృక్పథాలలో అమూలాగ్రమైన మార్పు తీసుకు రావడానికి ప్రభుత్వం తగిన చర్యలు గైకొనాలి అని నేడు సభకు సమర్పించిన ప్రకటన ద్వారా తెలుస్తున్నది. ప్రాథమిక విద్యపై కుప్పుస్వామి కమిటీ సమర్పించిన నివేదిక వరకనే, ఈ నవేదికను ప్రభుత్వం పరిశీలించిందా అన్న ప్రశ్నకు విద్యామంత్రి సమాధానమిస్తూ, ఈ రెండు కమిటీలు వేరువేరు అంశాలపై పరిశీలన జరిపినందున వీటిని ఒకదాని పరవన ఒకటి ఉంచి పరిశీలించడానికి వీలులేదని అన్నారు.

ఈ సిఫార్సులను ఎంతవరకూ అమలు చేస్తారని ప్రశ్నించగా ప్రత్యేక కమిటీ బేసిక్ విద్యపై చేసిన సిఫార్సులపై ఇటీవలనే ఉత్తరువులు జారీ చేసామని అందువల్ల వీటి అమలుకు సంబంధించిన వివరాలను యిప్పుడప్పుడే తెలువడం కష్టమని విద్యామంత్రి సమాధానమిచ్చారు.

లండన్‌లో కామన్వెల్త్ పుస్తక ప్రదర్శన

లండన్, మార్చి 20

మార్చి 27 నుంచి 30 వరకూ లండన్‌లో జరిగే పుస్తకాలప్రదర్శనలో కామన్వెల్త్ దేశాల చరిత్ర, భూగోళశాస్త్రం, కళలు ప్రజల దైనందిన జీవితమూ, ఇదివరకటి ఇప్పటి రచయితల రచనలమా, పరిచయం చేసే గ్రంథములను చూపిస్తారు. "పుస్తకాలలో కామన్వెల్త్" అని ప్రదర్శనకు పేరు ప్రదర్శనను మార్చి 28 న కామన్వెల్త్ వ్యవహారాలశాఖలోమంత్రి డెవిస్ బ్రైట్ ప్రభువు ప్రారంభిస్తారు.

అమెరికా విదేశ సహాయంలో 20 కోట్ల డాలర్ల మేరకు కోత

క్లే కమిటీ నివేదిక ఫలితంగా కార్యక్రమంలో మార్పులకు కెన్నెడీ ప్రభుత్వ సంకల్పం

వాషింగ్‌టన్, మార్చి 20. (ఎ పి)

అమెరికా విదేశ సహాయ కార్యక్రమం క్రింద పార్లమెంటు అనుమతికోసం సమర్పించే మొత్తంలో 20 కోట్ల డాలర్ల మేరకుతగ్గింపుచేయడానికి కెన్నెడీ ప్రభుత్వం సంకల్పించినది.

జూలై ఒకటవ తేదీతో ప్రారంభమయ్యే సంవత్సరంలో విదేశ సహాయ కార్యక్రమాల కోసం 470 కోట్ల డాలర్ల మొత్తం మంజూరు చేయాలని కోరుతూ మార్చి 28వ తేదీ నాడు కెన్నెడీ పార్లమెంటుకు ఒక సందేశం పంపారు జనవరి నెలలో ఆయన సమర్పించిన బడ్జెట్ లో విదేశసహాయం పద్దు క్రింద ఆయన 490 కోట్ల డాలర్లు కోరారు.

ఏడు దాన్పదంగా మారిన జనరల్ లుసియస్ డి క్లే నివేదిక సమర్పించిన అనంతరం ఈ కోతలు జరుగుతాయి. ఈ కోతలవల్ల క్లే నివేదికలో జరిగిన సిఫార్సుల తీవ్రత కొంతవరకు తగ్గిపోగలదని విదేశసహాయ మొత్తాలలో ఇంకా తగ్గింపులు చేయాలన్న వాదం బలం కోల్పోగలదని విదేశ సహాయకార్యక్రమాలను బలపరచేవారు ఆశిస్తున్నారు.

క్లే నివేదిక నేడే కెన్నెడీకి సమర్పించబడగలదని భావిస్తున్నారు ఈ సందర్భంలో దానిని ప్రచురిస్తారు ఈ నివేదిక వల్ల విదేశసహాయం బిలుకు పార్లమెంట్ ఆమోదం లభించడంలో చిక్కు లేర్పడ వచ్చునని ఉన్న బాధితార వర్గాల వారు భావిస్తున్నారు.

ఈ కమిటీని 10 మంది ప్రముఖులతో కెన్నెడీ గత డిసెంబర్ నెలలో ఏర్పాటు చేశారు ఈ కమిటీకి దీర్ఘకాలిక విదేశ సహాయ సలహా కమిటీ అని నామకరణం చేసి. అమెరికా విదేశ సహాయ కార్యక్రమం అమెరికా భద్రతకు ఏ విధంగా తోడ్పడుతుందో తెల్పవలసినదిగా కోరారు.

(యు యస్ ఐ.)

ఎడింబరో ఉత్సవాలలో బాలసరస్వతి నాట్యం

లండన్, మార్చి 20

ఆగస్టు 18వ తేదీన ప్రారంభమయ్యే ఎడింబరో అంతర్జాతీయ ఉత్సవాలలో శ్రీమతి బాలసరస్వతి ఆరుభరత నాట్య ప్రదర్శనలు యిస్తారు. ఉత్సవాల శాఖ విభాగ డైరెక్టరు హేరీ వుడ్ ప్రభువు చెప్పారు. ఈ సంగతి "దక్షిణ భారతంలో భరతనాట్య కళాకారులందరిలో మిన్న శ్రీమతి బాలసరస్వతి ఆమె నాట్యం కొత్త ఆకు భూతులు కలిగించుతుంది ప్రేక్షకులకు సంగీతము వకాన్ నాట్యమునకూ భారతీయ సాంప్రదాయంలో గల సంబంధాన్ని నాట్యంలో ఆమె" వ్యక్తం చేశారు.

క్యూబ వ్యతిరేకచర్యల పరిశీలనకై విదేశాంగ మంత్రుల సమావేశం

మధ్య అమెరికా రాజ్యాల సూచనకు కెన్నెడీ నిరాకరణ

సాన్ జోస్, మార్చి 20 (రాయిటర్)

క్యూబాపై కొత్తగా ఆర్థిక రాజకీయ దిగ్బంధనాలు విధించే ప్రతిపాదనలపై పరిశీలన జరిపే నిమిత్తం పశ్చిమార్ధగోళ దేశాల విదేశాంగమంత్రుల సమావేశం జరపాలనే సూచనను అమెరికా వీటో చేసినట్టు తెలియవచ్చింది.

మధ్య అమెరికా రాజ్యాల అధ్యక్షులకూ కెన్నెడీకి మధ్య జరిగిన సమావేశంలో పై విధంగా అమెరికా వీటో చేసినట్టు అధికార వర్గాల వారు అన్నారు.

క్యూబా పట్ల మరింత కఠినంగా ప్రవర్తించాలని లాటిన్ అమెరికా రాజ్యాలపై పత్రిడి తేవాలని మధ్య అమెరికా దేశాల నాయకులు అభిప్రాయపడ్డట్టు ఈ వర్గాలవారు అన్నారు.

పెద్దపైన లాటిన్ అమెరికా దేశాలు ఆదేశిస్తున్నట్టు కనిపిస్తుంది. కాబట్టి ఈ సూచనను కెన్నెడీ ఆయన సలహాదారులు తిరస్కరించినట్టు ఈ వర్గాల వారు పేర్కొన్నారు.

అమెరికా మధ్య అమెరికా దేశాల నాయకులు క్యూబాకు రాజకీయాలు జరపడంపై మూడవ అంశము విధించే పథకాన్ని రూపొందించే నిమిత్తం వచ్చే ఏప్రిల్ లో ఆ దేశాల మంత్రుల సమావేశం జరపడానికి కెన్నెడీ అరు రాజ్యాల మంత్రులు అంగీకరించారు.

బిటిష్ హండురాస్ తమకు చెందాలనే గ్వాటిమాలా వాదనను బలపరచవలసినదని ఆదేశ అధ్యక్షుడు మిగుయెల్ దిగోలాస్ కెన్నెడీ మొర్ను అభ్యర్థించారు. కాని కెన్నెడీ తన ప్రసంగంలో ఎక్కడా ఆవిషయాన్ని ప్రస్తావించలేదు.

స్వల్ప వ్యయగృహ నిర్మాణ పథకానికి ప్రారంభోత్సవం

అభివృద్ధి పనికార పథకాలలో నిర్మిస్తున్న స్వల్ప వ్యయ గృహ నిర్మాణ పథకానికి కెన్నెడీ నిన్న ఇక్కడ ప్రారంభోత్సవం చేశారు.

19వ శతాబ్దారంభంలో పశ్చిమార్ధగోళంలోని చిన్న రాజ్యాలు తమ స్వయంపాలకత్వ విషయంలో పరిణతుగురయ్యాయనీ వ్యవహరం యావత్తు ప్రతికూలంగా ఉంటేఅనివార్యగానాజ్యాయనీ ఆయన అన్నారు. పురాతన నిరంకుశులు, కొత్త నియంతలు ఈ దేశాలలో కాలూనడానికి ప్రయత్నించిన కారణంగా ఒక శతాబ్దం కష్టదశలోనే గడిచిందని ఆయన అన్నారు. అయితే ప్రజాస్వామ్యం "మన ప్రజా స్వామ్యానికి" తుది విజయం సిద్ధించినదని ఆయన అన్నారు.

బీహార్ కౌన్సిల్‌లో ప్రతిపక్షాల వాకౌట్

సభ్యుడు ప్రసంగిస్తుండగాచర్చకు సమాధానం ఇవ్వాలని ఆర్థిక మంత్రిని కోరడంపట్ల నిరసన

పాట్నా, మార్చి 20 (పి. టి. ఐ.)

బీహార్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ప్రతిపక్ష సభ్యులు మొత్తం మంది పరిశ్రమల నిర్వహణ విధానంపై అసంతృప్తి సూచకంగా సభనుండి వాకౌట్ చేశారు.

వాకౌట్ చేయడానికి ముందు ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎ. కె. సేన్‌కు చైర్మన్ శ్రీ రామేశ్వర మిశ్రాకు మధ్య వాగ్వివాదం జరిగింది

ఆర్థికశాఖ పద్దులపై చర్చలో పాల్గొనడానికి ఒక సభ్యుడు ప్రసంగిస్తుండగా స్పీకరు చర్చకు సమాధానమిస్తవలసిందిగా ఆర్థికమంత్రిని కోరడంపై ప్రతిపక్ష నాయకుడు ఆక్షేపణ తెలియజేశారు

ఆర్థిక మంత్రిని పిలువడానికి ముందు లేచి నిలబడిన సభ్యుణ్ణి కూచోమ్మని చెప్పారు శాంతి పాయింట్ ఆఫ్ ఆర్డరుకు ఆస్కారంలేదని స్పీకర్ అన్నారు

స్పీకర్ తన "పాయింట్ ఆఫ్ ఆర్డర్" ను అర్థంచేసుకోలేకపోయారని తన ఉద్దేశాన్ని వివరించ దలచానని ప్రతిపక్ష నాయకుడు అంటూ ఉండగానే స్వతంత్ర పార్టీ సభ్యుడు పర్సాద్ హరిహరసింగ్ లేచి "సభా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న పద్ధతికి అసమ్మతి సూచకంగా వాకౌట్ చేయడమే సమంజసమని భావిస్తున్నాం"-అన్నారు

ఆ తరువాత ప్రతిపక్ష సభ్యులు తమ కాగితాలు సర్దుకొని సభనుండి నిష్క్రమించారు.

జోగిపేటలో 100మంది స్వర్ణకారుల హర్తాళ్

జోగిపేట, మార్చి 20

ఇక్కడ బంగారు వర్తకులతో సహా 100 మంది స్వర్ణకారులు బంగారం కట్రోలు నిబంధనల పట్ల నిరసనగా మార్చి 15 మంది కిరోసిన్ దుకాణాలు మూసివేశారు, నాడు రోజులుగా వ్యాపారం లేదు. నగల తయారీకి కనీసం 20 శాతాలు బంగారం అనుమతించాలని కోరుతూ స్వర్ణకారులు తీర్మానం చేశారు.

స్వర్ణకారులసమావేశ మైతకుమవృత్తి పోయిందనీ ప్రత్యామ్నాయవృత్తి చూపాలని కోరుతూ తీర్మానించారు. ఇదే సమావేశంలో మూతన కార్యవర్గాన్ని ఈ క్రింది విధంగా ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు శ్రీ లింగంపేట వెంకటేశం; కార్యదర్శులు; శ్రీ బాబాబ్రహ్మయ్య ఎల్. నరసిహ్మలు కోశాధికారి, శ్రీ రామాయం పేట బాబాశాంతి సభ్యులు శ్రీ ఆర్. శ్రీహరి ఇ. నారాయణ స. హెచ్. లింగయ్య పి. హెచ్ సుందరయ్య. కే. భూమయ్య.

సహారా ఎడారిలో ఫ్రాన్సు అణ్వస్త్రపరీక్షలకు టునీషియా నిరసన

టూనిస్, మార్చి 20 (ఎ.యస్ పి)

సహారా ఎడారిలో ఫ్రాన్సు అణ్వస్త్ర పరీక్షలు జరుపుతున్నందుకు టునిషియా నిరసన తెలియజేసింది. అణ్వస్త్ర పరీక్షను గురించి అల్జీరియా ప్రభుత్వం విధానాన్ని సంపూర్ణంగా సమర్థిస్తూ టూనిస్ ప్రభుత్వం ఒక పత్రికాప్రకటన జారీ చేసింది.

తమ ప్రభుత్వం తెలియచేసిన నిరసనను ఫ్రాన్స్ ప్రభుత్వానికి తెలుపాలని టునీషియా విదేశాంగ మంత్రి శ్రీ మోంగీ సలీం టూనిస్‌లో ఫ్రాన్స్ రాయబారిని కోరారు.

సహారా యెడారిలో జరిపే అణ్వస్త్ర పరీక్షల ప్రభావం టునీషియా అల్జీరియా, మొరాకో ఇంకా పశ్చిమ ఆఫ్రికా అంతటా పడగలదని ఆ ప్రకటన పేర్కొన్నది

పశ్చిమోండ మార్చి 19

పెరవలి శ్రీ రంగనాథస్వామి రథోత్సవ కార్యక్రమము యిటీవల పెరవలిలో అత్యంత వైభవంగా జరిగింది చాచావు 25000 మంది చుట్టుపక్కల గ్రామములనుండి వచ్చి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని శ్రీ వారిని సేవించారు.



ఒక స్ప్రింగ్ చెడిపోయినట్లయితే

మీ కారును అదుపులో పెట్టలేరు!

చక్రాలు ఎగురుతూవుండడం కాడీ అటు ఇటు ఊగడం స్ప్రింగ్‌లో లోపం ఉందనడానికి తార్కాణం .... అపాయకరంకూడా. స్ప్రింగు పాడయిపోతే స్టీరింగు ఒక క్రమంలో ఉండదు చిన్న చిన్న ఎత్తుపల్లాలలోను గతుకులలోను కూడా మీ కారు అదిరిపోతుంది.

నాణ్యతకు పేరొందిన కెనరా స్ప్రింగులు మీ కారు చక్రాలను రోడ్డుమీద దృఢతరంగాచేసి, కారు అదుపులో వుండి నిశ్చలంగా నడిచేటట్లు చేస్తాయి. ఎంత బరువునైనా ఎటువంటి రోడ్డు మీదనైనా సునాయాసంగా తీసుకువెళ్లడానికి తోడ్పడుతాయి. అంత త్వరగా చెడిపోవు కెనరా స్ప్రింగులపై మీరు ఆధారపడవచ్చును.

అందువలననే ఎంతోమంది ఇతరములైనవేవీకాక కెనరా స్ప్రింగులను మాత్రమే ఉపయోగిస్తున్నారు.



కెనరా స్ప్రింగులు

KENERA WORKSHOPS LTD.

ది కెనరా వర్క్‌షాప్స్ లిమిటెడ్

ఫ్యాక్టరీలు : మంగళూరు - నాగపూర్‌లలో

అసెంబ్లీలో ఛలోక్తులు

హైదరాబాదు, మార్చి 20

ఒక సభ్యుడు రాష్ట్రంలో భారీ యెత్తున కలరా వ్యాధి వ్యాపించి ఉన్నందున దాని నివారణార్థం హోమాలు జరిపించే విషయం ప్రభుత్వం ఆలోచిస్తుందా?

ఆరోగ్యమంత్రి హోమాలు సమాజాలు ప్రజలే జరిపించాలి. ప్రభుత్వం పరోక్ష చర్యలు గైకొంటుంది

* * *

సంవత్సరన్నర కాలంనుండి ఆరోగ్యాధికారుల మోటార్లు చెడిపోయి మరమ్మత్తులకోసం పడి ఉన్నాయని ఆరోగ్యమంత్రి చెప్పారు. అయితే పశ్చిమాలకు ఇచ్చిన ఒక స్టేట్ మెంట్‌లో ఆ వాహనాల మెయింటెనెన్స్‌కు సాలీనా 1.35 కోటి రూపాయలు ఖర్చవుతున్నట్టు చూపించారు ప్రభుత్వం వారి మోటార్లకు కూడా కలరాపోకినట్టున్నదిశ్రీ ఇ అయ్యపరెడ్డి

* * *

అతిగిన ప్రశ్నలన్నిటికీ సమాధాన మిచ్చేటంతవరకు నిల్చుని ఉండడానికి అనుమతి ఇవ్వాలని నేను అధ్యక్షుని కోరుతున్నాను.నేడే నేడే కూర్చోవడం లేదనడం వారు కొంచెం ఇబ్బందిగా ఉన్నది- ఆరోగ్యమంత్రి తల్లపల్లి రాజా

* * *

కలరాకు అధునిక వైద్య విధానంలో నిరోధక పదార్థంలేదు గనుక ప్రకృతి చికిత్సకు అవలంబిస్తారా- శ్రీ మూరిరాజు.

- ప్రస్తుతదశలో ప్రభుత్వంఅలోపతి చికిత్సకు స్వస్తిచెప్పి ప్రకృతి చికిత్స గురించి పరిశోధనలు ప్రారంభిస్తే కలరాపోకినవారిలో ఒక్కరైనా బ్రతికి బయటపడే అవకాశం ఉండదా? కనుక ఆ పరిశోధనాకార్యక్రమాన్ని ప్రభుత్వ దే చేపట్టవచ్చు- ఆరోగ్యమంత్రి

పండిట్ ఝా హత్యకు కుట్ర సాగుతున్నదనే ఆరోపణపై పోలీసు దర్యాప్తు

బీహార్ అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన

పాట్నా మార్చి 20 (పి. టి. ఐ.)

తనను హత్యచేయడానికి కుట్ర సాగుతున్నదని తెలియచేసిన కొన్ని పత్రికలను పోలీసులు స్వాధీనపరచుకొన్నారని బీహార్ ముఖ్యమంత్రి పండిట్ బినోదానంద్ ఝా నిన్న రాష్ట్ర అసెంబ్లీలో చెప్పారు

ఈ విషయంలో దర్యాప్తు జరపవలసినదిగా సెంట్రల్ ఇంటెలిజెన్స్ బ్యూరోను కోరినట్టు పండిట్ ఝా పేర్కొన్నారు

పోలీసుశాఖ పద్దులపై చర్చ సందర్భంలో స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ భావుల్ అబాస్ పి. యస్. పి. సభ్యుడు శ్రీ రామానంద్ తివారి లేవనెత్తుతూ ముఖ్యమంత్రిని హత్యచేయడానికి కుట్ర జరుగుతున్నదనే విషయం ప్రస్తావించి ఈ విషయంలో దర్యాప్తు జరిపించాలని కోరారు.

పోలీసు దర్యాప్తు పూర్తి కాకముందే ఈ విషయం ఉభయసభలలో ప్రస్తావనకు వచ్చినందుకు పండిట్ ఝా విచారం వెలిబుచ్చారు.

తనను హత్యచేయాలని ఎవరైనా కోరుతున్నట్టు తాను నమ్మజాలనని తాను రుజువుకూర్చి అమరవీరుడు రాష్ట్రానికి విశ్వాసపాత్రుడై తన విధ్యుక్త ధర్మాన్ని నెరవేరుస్తానని ఆయన చెప్పారు

ఈ విషయాన్ని కొండంతగా చేయరాదని తెలుపుతూ పోలీసు దర్యాప్తు ముగిసేవరకు త్వరపడి ఎటువంటి నిర్ణయాలు చేయరాదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు

సమితి పారిశ్రామిక అభివృద్ధి కమిటీ

చైర్మన్‌గా శ్రీ అమ్జద్ అలీ ఎన్నిక

విశ్వరాజ్యసమితి (న్యూయార్కు) మార్చి 19 (రాయిటర్)

పారిశ్రామికాభివృద్ధి విషయంలో సమితి సెక్రటరీ జనరల్ శ్రీ ఉథాంట్‌కు సలహా యిచ్చేందుకై ఏర్పడిన పత్రికకమిటీ అధ్యక్షుడుగా పాకిస్తాన్ పెట్టుబడుల అభివృద్ధి సంస్థ చైర్మన్ శ్రీ సయ్యద్ అమ్జద్ అలీ ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

శ్రీ సయ్యద్ పాకిస్తాన్ ఆర్థికమంత్రిగాను అమెరికాలోని పాక్ రాయబారిగాను పనిచేసారు

సమితి సమావేశంలో రహస్యంగా జరిగింది.

రాష్ట్రప్రభుత్వ రుణ భారం 258 కోట్లు

అసెంబ్లీలో ఆర్థికమంత్రి వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ మార్చి 20

గత ఆర్థికసంవత్సరాంతానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రుణాల మొత్తం 258 కోట్ల 24 లక్షల రూపాయలమేరకు ఉన్నది. ఈ రుణాలపై ఆయేడాదిలో ఇచ్చిన వడ్డీమొత్తం 6 కోట్ల 71 లక్షల రూపాయలు.

రాష్ట్ర అసెంబ్లీలో ఆర్థికమంత్రి శ్రీ రామ బ్రహ్మానందరెడ్డి నేడు శ్రీ కె. వి. నారాయణరెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఈ సమాచారాన్ని అందజేశారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఇచ్చే రుణం కాలూకు పరతులు, నిబంధనలు ఈ విధంగా ఉన్నాయని ఆర్థికమంత్రి వివరించారు.

(1) ఈ ఆర్థికసహాయం 40 సంవత్సరాల దూరంలో లభిస్తుంది. దానిపై అసలు ఇవ్వబడినప్పటినుండి వడ్డీ చెల్లించవలసి ఉంటుంది. మొదటి 20 సంవత్సరాలలో వడ్డీభారాన్ని పాలుపోగా ఇవ్వవలసి ఉంటుంది. 21 సంవత్సరంనుండి ప్రారంభించి అసలు మొత్తాన్ని వడ్డీని 20 సమానమైన వాయిదాలలో చెల్లించవలసి ఉంటుంది.

(2) 1958 మార్చి 31 తేదీకి పూర్వం ఇచ్చిన రుణాలపై వడ్డీ సాలీనా పాలుగుప్పరశాతం ఉంటుంది 1958 ఏప్రిల్ ఒకటవ తేదీనాటినుండి ఈ రుణాలపై సాలీనా 3 శాతం వడ్డీ చెల్లించవలసి ఉంటుంది. (3) 1958 మార్చి 21 తర్వాత మంజూరు చేసిన రుణాలకు సాలీనా పాలుగుప్పర శాతం వడ్డీ చెల్లించాలి 4) వాయిదాను అతిక్రమించిన మొత్తాలపైన, వడ్డీపైన అసలాభ రేటులో వడ్డీ చెల్లించవలసి ఉంటుంది.

(5) నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా లాభపడే ప్రాంతాలపై ప్రభుత్వం విధించే అభివృద్ధి సుంకపు మొత్తాలను సరిపోయినంత మేరకు ఈ రుణాల కాలూకు వడ్డీని, అసలు మొత్తాన్ని చెల్లించడానికే వినియోగించాలి.

పోలవరానికి బాకీ ఉన్న మొత్తం

1962 నాటికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి బాకీ 187 కోట్ల మేరకు ఉంటుందని శ్రీ వి. నారాయణ రెడ్డి అడిగిన ప్రశ్నకుసమాధానమిస్తూ ఆర్థిక మంత్రి చెప్పారు. 1961-62 లో యీ మొత్తంపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి చెల్లించిన వడ్డీ 4.02 కోట్లు అని ఆయన చెప్పారు.

విద్యుచ్ఛక్తి బోర్డు నష్టాలు

శ్రీ వి. రాజగోపాల నాయుడు ప్రశ్నకు సమాధానమిస్తూ ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి మంత్రి విద్యుచ్ఛక్తి బోర్డుకు లాభాలు రానందు లేదని అన్నారు. బోర్డుకుబదిలీ చేసిన ఆస్తులపై పెట్టుబడి వ్యయాన్ని ఇంకా ప్రకటించలేదు. అయినప్పటికీ బోర్డుకు బదిలీచేసిన ఆస్తుల విలువ 1959 ఏప్రిల్ ఒకటవ తారీఖున్న ప్రకారం సుమారు 270.25 కోట్ల రూపాయలు ఉండగలదని భావించడం జరిగినది.

బోర్డు ఆస్తులేమిటో వివరించమని కోరగా మంత్రి వీటిలో ట్రాన్స్‌మిషన్ డిస్ట్రిబ్యూషన్ లైనులు సబ్‌స్టేషన్లు పవర్ హౌస్‌లు, రెస్ట్ హౌస్‌లు, పవర్ హౌస్‌లు, వివిధ స్టోర్లలోని పరికరాలు నిర్మాణంలో ఉన్న పనులు అనరేటింగ్, జనరేటింగ్ స్టేషన్లు ఉన్నాయని పేర్కొన్నారు.

నీటినరఫరాపథకంపై ఆదేశాలు

అత్యవసర ప్రాతిపదికపై గ్రామీణ పట్టణ ప్రాంతాలనీటి సరఫరా సమస్యలను పరిష్కరించేవిషయంలో కేంద్రం నుండి రాష్ట్రప్రభుత్వానికి ఎట్టి ఆదేశం లేదని శ్రీ ఎ. సర్వేశ్వరరావు ప్రశ్నకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో మున్సిపల్ పాలనమంత్రి శ్రీ ఎ వెంకటరామయ్య పేర్కొన్నారు.

అయితే పెద్ద పెద్ద నగరాలలోనూ, పెద్దపల గల మంచినీటిసరఫరులను పరిశీలించడానికి చర్యలు గైకొనవలసినదని కేంద్రం సూచించినదని అయన అన్నారు లభ్యమయ్యే నీటినిక్షుభ్రపరచి సరఫరాచేసే విషయంపై పరిశీలన జరపడానికి చర్యలు గైకొనవలసినదని కేంద్రం సూచించినట్లు అయన తెలిపారు. ఈ విషయంపై సూచనలు పంపవలసినదని చీఫ్ ఇంజనీరుకు రాష్ట్రప్రభుత్వం కోరినదనీ ఆ సూచనలు రాగానే తుది చర్యగైకొంటామనీ అయన అన్నారు.

అధికారుల తప్పిత

ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో అధికారోత్పత్తి సాధనకై రైతులు బావులు తవ్వుకొనే నిమిత్తం రు. 91 లక్షల సబ్సిడీని రాష్ట్రానికి కేంద్రం మంజూరు చేసినదని శ్రీ పి. గున్నయ్య ప్రశ్నకు వ్యవసాయమంత్రి శ్రీ ఎ బలరామి రెడ్డి లిఖితపూర్వక సమాధానమిచ్చారు.

ప్రభుత్వ మోటార్లకు మరమ్మతులు

3163 మోటార్ల నిర్వహణకూ మరమ్మతులకుగాను 1961-62 లో సుమారు రు 1.85 కోట్లు ప్రభుత్వానికి వ్యయమైనదని ఒక ప్రశ్నకు ముఖ్యమంత్రి లిఖిత పూర్వక సమాధానమిచ్చారు.

196 -62 వ సంవత్సరంలో కొత్త మోటార్లు కొనుగోలుకు రు. 74.58 లక్షలు వ్యయపర్ల జీతీలకు రు. 29 లక్షలు వ్యయమైనదని కూడా ముఖ్యమంత్రి అన్నారు.

రాష్ట్రంలో నిర్ణీత గ్రామాలలో క్షుద్బాధా నివారణ కార్యక్రమం

బ్రిటన్‌లో విరాళాల సేకరణ

లండన్, మార్చి 20

ఇండియా, శ్రీలంక లో 17 పథకాలకు 7 లక్షల పౌనుమలపై రాయంగా సేకరించే కృషి బ్రిటన్‌లో క్షుద్బాధా నివారణోద్యమం ఆధ్వర్యాన జరుగుతున్నది. ప్రపంచమంతటా ఈ కార్యక్రమం అమలు జరుపవానికి మొత్తం 60 లక్షల పౌనులు సేకరిస్తున్నారు.

కొన్ని భారతీయ గ్రామాలు బ్రిటన్‌లోని పగరాలూ, పట్టణాలు దత్త తీసుకొంటున్నది. అంగేలియా గ్రామాలు స్వయం సమృద్ధములు కావడానికి అవసరమయ్యే డబ్బుపంపిస్తారు. పాల పన్నై, విద్య ఆరోగ్య, వ్యవసాయాది కార్యక్రమములు కూడా జరుగుతున్నవి. ఈ పథకములలో కొన్ని ఉత్తర ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ అస్సాం, ఒరిస్సా, మధ్యప్రదేశ్ మహారాష్ట్రల్లో యిప్పటికే అమలుజరుగుతున్నవి.

చైనాముప్పు ఎదుర్కోడానికి భారత, పాక్ సహకారావశ్యకత

న్యూయార్కు, మార్చి 20 (రాయిటర్)

భారత పాకిస్తాన్లు సహకరించినట్లైతే ఉపఖండంపై కమ్యూనిస్టుల వల్ల కలిగే ఎట్టి ప్రమాదాన్నైనా ఎదుర్కొగలమని అమెరికా ప్రభుత్వ దూర ప్రాచ్య వ్యవహారాల ఉపమంత్రి శ్రీ ఎవెరెల్ హారిమన్ నేడు అన్నారు.

నేషనల్ ఫార్మర్స్ యూనియన్ జాతీయ సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన, చైనాతాను పాల్గొంటించిన అన్ని రంగాలలో మహత్తరముందడుగు ఉద్యమ కార్యక్రమంలో చైనా ఫలితం పొందిన ఫలితంగా కొల్పోయిన గౌరవ ప్రతిష్ఠలను పునః ప్రతిష్ఠాపన చేయడానికి, భారతదేశ సరిహద్దులపై దాడిచేసి ఆ దేశాన్ని కించపరచాలని ఆశించిందని అన్నారు.

భారత పాకిస్తాను తమ విభేదాలను అంటే కాశ్మీర్ సమస్యను పరిష్కరించుకున్నటైతే ఈ రెండు దేశాల భద్రతను తగినంతగా పటిష్ఠం చేయడానికి వీలుంటుందని తాము సూచించామని అన్నారు.

భారత పాకిస్తాన్లు రెండు సహకరించినట్లతే ఉన్నత పైనిక సాంప్రదాయాలతో విస్తృత మవుతున్న పారిశ్రామిక ఉత్పత్తులతో 50 కోట్ల మంది ప్రజలతో కమ్యూనిస్టుల వల్ల ఉపఖండానికి కలిగే ఎటి ప్రమాదాన్నైనా ఎదుర్కొడానికి తగినంత స్థోమత ఉండగలదని అయన అన్నారు.

దక్షిణ వియత్నాం పరిస్థితిని గురించి చర్చిస్తూ దక్షిణ వియత్నాం ప్రజలకు అమెరికా తన సహాయాన్ని కొనసాగిస్తూ ఉన్నప్పటికే వారు తమ స్వాతంత్ర్యాన్ని నిలుపుకోగలరని అన్నారు.

చైనా రష్యాల మధ్య పొడచూపిన విభేదాలను ప్రస్తావిస్తూ సైద్ధాంతిక విభేదాల మాట అలాఉంచి జాతీయయుద్ధాలు తమ తమ స్వంత మార్గాలలో ప్రపంచంలోని ప్రతిభాగంలో ఉన్న స్వతంత్ర ప్రభుత్వాలను కలించడానికి ఎత్తుగడలు పన్ను తున్నారని అన్నారు.

శాసన సభల చర్చల సమీక్ష

(3వ పేజీ తరువాయి)

సెకండరీ విద్య విషయంలో తప్పనిసరిగా కృషి సమన్వయ పరిశీలే సంస్థలూ, గ్రంథాలు మంజూరుచేసే సంస్థలూనూ నిర్వహణ యంత్రాంగం పంచాయతీ సమితులలోని విస్తరణ కమిటీలు, ఈ సంస్థలపైన జిల్లా పరిషత్తుల పర్యవేక్షణ ఉండటం అవసరం.

పంచాయతీశాఖ్యా ఉద్యోగులు ప్రత్యేక శాఖను ఏర్పాటుచేయడం హర్షించవలసినవిషయమే ఒక కొత్త శాఖను ఏర్పాటుచేయడం అనేక ప్రస్తుత విషయాలలోకూడినదే బహుశా యీ కార్యక్రమం పర్యవేక్షణాలదృష్ట్యా అట్టి శాఖను ఏర్పాటుచేయవలసిందే. అందువల్ల పరిషత్తులకు, సమితులకు స్వయంనిర్ణయాధికారం ఎక్కువ లభించగలదు.

ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి డిమాండు

ఇరిగేషను విద్యుచ్ఛక్తిశాఖ పద్దులపై చర్చలో పదీజలాలవివాదం విషయమై తర్జనభర్జనలు చెలరేగాయి ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్‌కు తీరని అన్యాయం జరుగబోతున్నదన్న ఆందోళన అందులో స్పష్టంగా వ్యక్తమయినది, అందుకు తగిన రక్షణ అవసరమన్న అపేక్షన కూడ కనిపిస్తున్నది. అట్టి అన్యాయం జరిగితే అందుకు నిరసనగా మంత్రులూ, శాసన సభ్యులూ తమ పదవులకు రాజీనామా ఇవ్వాలనికూడా సూచించబడింది. వివిధ రాష్ట్రాలలో యీ విషయమై తీవ్రమయిన ఆందోళన జరుగుతూ ఉంటే రాష్ట్రప్రయోజనాలకు ఏమాత్రం భంగం కలిగించమని భారత ప్రభుత్వం హామీ ఇవ్వకపోవడం ఆశ్చర్యకరంగానే ఉన్నది.

ప్రతిపక్ష సభ్యులు శ్రీ కె నాగిరెడ్డి ఎత్తనాథం బాలిలాల్ గోపాల కృష్ణయ్య, గౌతు లచ్చన్న మొదలైన వారు కొంతమంది కాంగ్రెస్ సభ్యులు యీ సమస్యను గురించి తీవ్ర ఆందోళన తెలిబుచ్చారు శ్రీ సుబ్బారెడ్డిగారు కూడా ఉద్వేగంతో నే మాట్లాడారు. ఈ సమస్యా పరిష్కారాన్ని మెమోరు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు పరస్పర సహకారంతో వ్యవహరించి, మహారాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తూన్న హక్కులను అదుపులోకి తేవడం అవసరం అన్నారు.

శ్రీ ఎ. వి. సుబ్బారెడ్డి చర్చకు సమాధానం ఇస్తూ యీ పథకాలకు సంబంధించిన 1961 వ సంవత్సరపు ఒప్పందం నిర్వహణకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని పునరుద్ఘాటించారు. కృష్ణా గోదావరీ పదీజలాల సంపకం విషయంలో ఏ ఒడంబడిక తీసుకున్నా నిర్ణయం చేసిన సహ సభ్య జారీ అమోదం పొందిన తరువాత అమలుపరచే లోపే వస్తుందని అభయం ఇచ్చారు,

ఈ విషయంలో వివిధ రూపాలలో ప్రజాభిప్రాయాన్ని రెచ్చగొట్టడం వల్ల భావిలో దేశాభ్యుదయానికి నష్టం అందరు జ్ఞాపకం ఉంచుకోవాలి. ప్రస్తుతం సామరస్య పరిష్కారానికి అందరూ ప్రయత్నం చేయడం రాష్ట్ర ప్రభుత్వాలద్వారా అయారాష్ట్రాల అభిప్రాయాలను కేంద్రానికి అందచేయడం అత్యంత అవసరం. ఏ ప్రాజెక్టు క్రిందయినా అధిక వ్యవసాయోత్పత్తి సాధించడం మొత్తంమీద దేశాభ్యుదయానికి దోహదంగా ఉంటుందనే విషయం ఏ రాష్ట్రం విస్మరించ తగదు.

ఇప్పుడు ఈసమస్య చివరిదశలోకి వచ్చింది. దానినిగురించిన కేంద్ర ప్రభుత్వ నిర్ణయం కొద్దిరోజులలో ప్రకటించబడుతోంది. ఆనిర్ణయం ప్రకటించబడకముందు వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఇతర మంత్రులు మరల ఢిల్లీ ప్రయాణాలు చేయడం జరిగింది. కాసవసభలో అవసరమయితే తాను ఢిల్లీ వెళ్ళి కేంద్ర మంత్రులతోను, విద్యాసమంత్రితోను ఆంధ్రప్రదేశ్ అభిప్రాయాలను మరోకా పారి స్పష్టంచేస్తానని చెప్పానని అనుగుణంగా శ్రీ సుబ్బారెడ్డి ఢిల్లీ వెళ్ళడం కూడా జరిగింది.

ఈ సమస్య సందర్భంలో ఇదివరకే కేంద్రమంత్రులు వివిధ రాష్ట్రాలలో పర్యటించి రాష్ట్రప్రభుత్వాల అభిప్రాయాలను సేకరించారు. దాని పైన మరల వివిధ రాష్ట్ర మంత్రులు ఢిల్లీ ప్రయాణాలు చేయవలసి వచ్చిందంటే అది ఈ సమస్యా పరిష్కారంలో కేంద్రం చూపుతూన్న జాప్యానికే నిదర్శనం. దీనివల్ల వివిధ రాష్ట్రాలమధ్య కాళ్ళతంగా పరస్పర విముఖ భావాలుండిపోయి దేశసమైక్యతకు దెబ్బతగిలితే ఎవరుదానికిబాధ్యులు?

రాష్ట్ర విద్యా విధానం

అత్యవసర పరిస్థితి ప్రభావం రాష్ట్ర విద్యారంగంలో స్పష్టంగా కనిపిస్తోంది. మొత్తం మీద విద్యాశాఖమంత్రి శ్రీ పి.వి.జి రాజు గారి ప్రసంగం సుంచి తెలిసే విషయం ఏ విద్యారంగంలోనూ కూడా కొత్త పథకాలు వచ్చే సంవత్సరంలో ఉండబోవు

ప్రాథమిక విద్యా విషయంలో నిర్బంధ ప్రాథమిక విద్యా పథకం కొంతవరకు కుంటుబడుతుంది, 6-11 సంవత్సరాలు పిల్లల సందర్శనను 1965-63 నాటికి కాలవ్యవధి పూర్తి చేయడానికి అనువుగా యేర్పడ్డ యీ పథకం దేశాభ్యుదయానికి, ప్రజాభ్యుదయానికి దోహదం చేసున్నదని ఆశించాము. దానివల్ల ప్రజలలో నిరక్షరాస్యత పోయి వచ్చే 5. 10 యేండ్లలో పయోజనం అయ్యే పిల్లలందరు చదవడం, వ్రాయడంలో శిక్షణపొందిఉంటారని కూడా ఆశించాము. ఈ ఆశయం అంత త్వరగా వెరవేరకపోవచ్చు.

ప్రాథమిక విద్యాబోధనలో లోపాలున్నాయని, దానివల్ల స్కూళ్ళకు పోయే పిల్లలకు జ్ఞానం మీ ఎక్కువ కావడంలేదని బాధపడుతున్నాయి. వీటిలో నిజం లేకపోలేదు. దీనికి ప్రధాన కారణం గరిష్ట శిక్షణ పొందిన ఉపాధ్యాయుల సంఖ్య తక్కువవడం, ఉన్న ఉపాధ్యాయుల కూడా మిడి మిడి జ్ఞానము కలవారుగా ఉండటం అట్టి ఉపాధ్యాయులు ఇచ్చే శిక్షణకూడ అంతంత మాత్రంగానే ఉంటుంది. కాని అసలు అతరజ్ఞానమే లేకుండా పిల్లలను పెంచడం కంటే కొద్దోగొప్పో బ్రాయడం చదవడం నేర్చుకోడానికి వారికి అవకాశాలు కల్పించడం చాలా గొప్ప విషయం కర్మేపి శిక్షణ పొందిన ఉపాధ్యాయుల సంఖ్య ఎక్కువవడంతో బోధనా పద్ధతులలో మార్పులు, విద్యవల్ల వచ్చే లాభాలు పొందవచ్చు.

ప్రైమరీ విద్యావిధానం ఇప్పటికీ అధ్వాన్నంగా ఉన్నదని అంగీకరిస్తూ మూడవ తరగతి మంచి ఇంగ్లీషులోధన ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించడానికి ఏర్పాటు చేస్తున్నామని మంత్రి చెప్పారు. ప్రైమరీ స్కూళ్లలో ఎంత మంది మాస్టర్లు ఇంగ్లీషు నేర్పడానికి తగివున్నారు. వారి బోధనవల ఇంగ్లీషుభాష ఎంతవరకు మన పిల్లలు నేర్చుకోగలరు అనే పెద్ద ప్రశ్న ఉంది.

ముఖ్య విషయాలు

విద్యామంత్రి శాసనసభలో చెప్పిన విషయాలలో ఇవి ముఖ్యమైనవి. అత్యవసర పరిస్థితి దృష్ట్యా పాఠశాల విద్యాబోధనకు ఏర్పాట్లు విస్తృతం చేయబడతాయి. కొత్తగా ఏడు పారిశ్రామిక శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయబడతాయి. వాటిలో 1,820 అదనపు సీట్లు వృత్తి విద్య నేర్చుకునే వారికి ఏర్పాటుపుతాయి. కుదించిన పాంకేతిక శిక్షణా కార్యక్రమం క్రింద 4.178 మందికి అదనపు శిక్షణ ఈయబడుతుంది. మరొక 4,084 మంది డెస్పర్లు రేడియో మెకానిక్‌లు, ఫైర్ లేక్ అపరేటర్లకుకూడా ట్రెయినింగ్ ఏర్పాట్లు జరుగుతాయి. శిక్షణ పొందిన 1,000 మందికి పరిశ్రమలలోను, ఫ్యాక్టరీలలోను పనినేర్చుకునే అవకాశాలు కల్పించబడతాయి.

3. ప్రైవేటుహైస్కూళ్లు ప్రైవేటు కాలేజీలను ప్రభుత్వ యాజమాన్యం క్రిందకు తీసుకునే ఉద్దేశ్యంలేదు.

విద్యార్థులలో క్రమశిక్షణ తగ్గిపోవడానికి బాధ్యులు ప్రభుత్వంకాదు వారిని అదుపులో ఉంచేటటువంటి బాధ్యత పట్టాలగ్గంలో పడిరేటట్లు చూసే బాధ్యత ఎక్కువగా తరికంట్రోలు వహించవలసిఉంది. ఇదిరాజాపరకు నిజమేనని అంగీకరించాలి. కాని ఉపాధ్యాయులు, ప్రభుత్వం క్రమశిక్షణ నుంచి బడడానికి బాధ్యులు కారన్న బాధన గురియయినది కాదు. దానిమూలకారణాలను పరిశీలించి తగినచర్యలు తీసుకోవడం అవసరం.

పాఠ్యపుస్తకాలప్రచురణ ఒకప్రత్యేక సంస్థకు అప్పజెప్పబడుతుంది. ఆ సంస్థ ఏర్పాటుకు త్వరలో బిల్లుఒకటి ప్రవేశపెట్టడం ప్రభుత్వ ఆలోచనలో ఉంది.

పశ్చిమ బెంగాల్ సరిహద్దు గ్రామంపై పాకిస్తానీల దాడి

కలకత్తా, మార్చి 20 (పి. టి. ఐ)

తుపాకులు, కేత్తులు ఇతర మారణాయుధాలు దరించిన దాదాపు 40 పాకిస్థానీల ముఠా పశ్చిమ దీనాజ్‌పూర్ లో కుమార్ గంజ్ పోలీసు స్టేషను క్రింద, ఉన్న సరిహద్దు గ్రామంలో ఒక భారతీయ గ్రామస్థుని యింటిపై గత సోమవారం ఉదయం దాడిచేశారు

వీరు పెద్దమొత్తంలో రొక్కాన్ని, పశులను దోచి సెకిళ్లు ఎద్దులను తమవెంట తీసుకెళ్లారని. పశ్చిమ బెంగాల్ పోలీసు ప్రధానకార్యాలయానికి అందిన సమాచారం తెలుపుతున్నది.

ఈ దుండగులు ఒక గ్రామస్థుణ్ణి నిలదీసి, కాల్పులు సాగించారని, దీని ఫలితంగా, ఇంటిలో ఉన్న ఒకరు తీవ్రంగా గాయపడ్డారని తెలుస్తున్నది.

దోచిన సొమ్ముతో వారు తూర్పు పాకిస్తాన్ సరిహద్దులలోకి పారిపోయారు ఈ సంఘటనపై స్థానిక పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

గ్వాటిమాలాప్రభుత్వాన్ని కూలదోయడానికి కమ్యూనిస్టులకుట్ర

గ్వాటిమాల సిటీ, మార్చి 20 (పి. యస్. పి.)

క్యూబా మద్దతుతోమేము తమప్రభుత్వాన్ని పడగొట్టడానికి కమ్యూనిస్టులు చేసిన కుట్ర బైటపడిందని, గ్వాటిమాలా ఆధికారులు నిన్న చెల్లడించారు

గూఢచారి పోలీసులాఖ ప్రధానాధికారి కర్నల్ హోరాషియో. వేరిపోరెస్ మాట్లాడుతూ, లాటిన్ అమెరికాలంతటా కాళులకలిగిఉన్న ఈ కుట్ర దారులు, కోస్టారికాలో శాంతోసీ వద్ద నిన్న ప్రారంభమయిన లాటిన్ అమెరికాదేశాల మహాసభకు, గ్వాటిమాలా ప్రెసిడెంటు మిగుయేల్ ది గోలాన్ హోరైన సమయంలో ప్రభుత్వాన్ని కూలదోయడానికి ప్రయత్నించారని అన్నారు.

ఊళ్లగా నిన్న ఇక్కడ మూడు బాంబుల ప్రేలుళ్ళు జరిగాయని, గంట వ్యవధిలో ప్రేలిన ఈ బాంబులవల్ల నష్టమనష్టం మాత్రమే జరిగిందని అయన తెలిపారు.

చైనా విదేశ వాణిజ్య ఉప మంత్రి లండన్ పయనం

పెకింగ్, మార్చి 20 (రాయిటర్)

కమ్యూనిస్టు చైనా విదేశ వాణిజ్య ఉపమంత్రి శ్రీ లూషూ చాంగ్, బ్రిటన్‌లో మూడువారాలపాటు అధికారస్థాయిలో పర్యటించేందుకై నేడు విమానంలో లండన్‌కు బయలుదేరి వెళ్ళారు.

అధికారస్థాయిలో-బ్రిటన్ ప్రభుత్వ అతిథిగా చైనాపీపుల్స్ రిపబ్లిక్ మంత్రి ఈ విధంగా పర్యటనచేయడం యిదే ప్రథమపర్యాయం.

ఐదుగురు సభ్యులతో కూడిన వర్తక ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించి బయలుదేరిన శ్రీ లూషూ మాస్కోమీదుగా నేడు ఉదయం లండన్‌కు చేరుకుంటారు.

భారతదేశంలో కోత యంత్రాల ఉత్పత్తి

అమెరికన్ సంస్థ పరిశీలన జరుపనున్నట్లు అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ వెల్లడి

వాషింగ్టన్, మార్చి 20 (రాయిటర్)

పరిశ్రమలలో ఉపయోగించే కోత యంత్రాల ఉత్పత్తిని భారతదేశంలో పెంగించాలా లేదా అన్న విషయాన్ని నిర్ణయించేందుకై ఒక అమెరికన్ సంస్థ పెట్టుబడి పరిశీలన చేస్తుందని అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ ఏకెన్సీ నిన్న వెల్లడించింది.

పరిశీలనకు ఖర్చుకాగలదని అంచనా వేసిన మొత్తం 82,700 డాలర్లలో సగం ఖర్చును అది భరిస్తుందని ఈకార్యక్రమాన్ని న్యూయార్కులో ఉన్న జాన్ డెరాపరన్ యూనివర్శిటీ వారు చేపడతారని అనేసీ నిన్న తెలిపింది.

ఆత్రేయపురం స్కూలు వార్షికోత్సవము

(ఆంధ్రభూమి విలేఖరి)

రాజమండ్రి మార్చి 20

ఆత్రేయపురంమహాత్మాగాంధీ హయ్యర్ సెకండరీ స్కూలు 16వ వార్షికోత్సవ సభకు శ్రీ మంగిపూడి సూర్యప్రకాశరావుఅధ్యక్షత వహించారు.వీరు పాఠశాల ఉపాధ్యాయుల, కార్యకర్తల అవిశ్రాంత కార్యదీక్షా దక్షతల శ్లాఘించారు శ్రీ అయ్యగారి సుబ్బారావు పాఠశాల చరిత్ర వివరము నుద్ఘాటించుచూ, విద్యార్థుల జాజ్వల్య ప్రతభను అభినందించారు పొదుపు ఉద్యమ కార్యకర్తలైన శ్రీ మల్నీడి కథు రామారావు ఇలా ప్రసంగించారు. "భారతదేశ ప్రజలు అత్యవసర పరిస్థితులలో గమనింప వలసిన కర్తవ్యము ఎంతైనా ఉన్నది. అనుంతక దేశభక్తితోపాటు పొదుపు ఉద్యమము పట్ల ప్రజలు, విద్యార్థులు చాలాదీక్షతీసికొనవలెను. దేశవ్యాప్తంగా విద్యాపరంలో ఈ పాఠశాలవారు జిల్లాకంతకు ప్రథమ స్థానం సంపాదించి, యితరులకు మార్గదర్శకులయ్యారని చెప్పుటకు చేసేంతయో సంతోషిస్తున్నాను.

అధ్యక్షులు వ్యాయామ, సాహిత్యపోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను పంచిపెట్టారు.

ప్రధానోపాధ్యాయుడు శ్రీ పి. వి. రాఘవాచార్య పాఠశాల వార్షిక నివేదికను చదివారు.

శ్రీ కాడేపల్లి సుబ్బారావు అధ్యక్షులకు, సభికులకు వందన సమర్పణ చేశారు.

తరువాత కాలికలచే "అడబ్రతుకు" "ఇబ్బందులు" "బామాలే వెగ్గింది" అను నాటికలును, ఉపాధ్యాయ వర్గంచే "చాంపత్యం, "దొంగ దొర" అను నాటికలు పటవా కౌశలముతో ప్రదర్శింపబడినవి. నాటికలో ఉత్తములుగా వెగ్గిన అభ్యర్థులకు శ్రీ మల్నీడి రఘురామారావు బహుమతులను ఇచ్చారు.

క్యూబాపై నిర్వాసిత వర్గాల దాడులు

అమెరికా వ్యతిరేకత

వాషింగ్టన్, మార్చి 20(ఎ.యస్ పి)

క్యూబా నిర్వాసితులు ముందు వెనుకలు ఆలోచించకుండా క్యూబాపై దాడి చేయడం మంచిదికాదని, అమెరికా తీవ్రంగా వ్యతిరేకించింది.

విదేశాంగ శాఖ ప్రతినిధి విన్న పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఇట్టి దాడులవల్ల ప్రధాని ఫైడల్ కాస్ట్రో ప్రభుత్వం బలహీనపడకపోగా మరింత పటిష్టం అవుతుందని అన్నారు.

రెండు రోజులక్రితం క్యూబా ఉత్తర తీరంపై దాడులు జరిపామని "అల్పా 66" అనే పేరుతో ఉన్న క్యూబా నిర్వాసితుల గెరిల్లా వర్గం చేసిన ప్రకటన గురించి విలేకరులడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ అధికారి పై విధంగా అన్నారు.

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు :

రిక్షాల సంఖ్య తగ్గింపు సమస్య

అమ్మకం పన్ను బకాయాలు

జిల్లాల్లో సాయం కళాశాలలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 20

రిక్షాలు ఉండడమూ లేక కేంద్రం అదేశం ప్రకారం క్రమంగా తగ్గించడమూ అన్నవిషయమై తీవ్రమైన అభిప్రాయభేదాలున్నాయని ముఖ్యమంత్రి శ్రీ యస్. సంజీవరెడ్డి నేడుఅసెంబ్లీలో అన్నారు.

ఆకారణంవల, తనవిషయమైరాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు తుది నిర్ణయం చేయలేదని అయన అన్నారు.

మరికొన్ని అనుబంధ ప్రశ్నలకుసమాధానం చెబుతూ స్థానికవసరాలు జనాభా దృష్ట్యా లైసెన్సులు జారీచేయాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ముఖ్య మంత్రి చెప్పారు.

డిప్యూటీ సెక్రటరీల నియామకం

ప్రస్తుతం సెక్రటేరియట్‌లో మొత్తం 15 మంది డిప్యూటీ సెక్రటరీలు పని చేస్తున్నారని ముఖ్య మంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రశ్నకు సమాధానమిస్తూ తెలిపారు. వారిలో అయిదుగురు ఒక శాఖలో మూడేళ్ళకంటే ఎక్కువకాలం నుండి ఉన్నారని అందులో ఒకరు త్వరలో రిటైర్ కానున్నారని అయన తెలిపారు

ఒకేచదవిపై మూడేళ్ళకంటేఎక్కువ కాలంవరకు ఉంచకూడదన్న పద్ధతిని పని ఒత్తిడి అవసరాల దృష్ట్యా సడలించడం జరిగిందని ముఖ్య మంత్రి అన్నారు.

ప్రస్తుత అత్యవసర పరిస్థితికి సంబంధించిన వ్యవహారాలను చూడటానికి ఈ మధ్య ప్రత్యేకంగా డిప్యూటీ సెక్రటరీని నియమించడమైనదని. అత్యవసర పరిస్థితి ఎర్పడిన నాటి నుండి ప్రభుత్వ కార్యాలయాలలో పొదుపు చేయడానికి ప్రయత్నాలు సాగుతున్నాయని తత్ఫలితంగా ఎన్నో అడిషనల్ సెక్రటరీల పదవులు జాయింట్ సెక్రటరీల పదవులు రద్దు చేయబడినాయని ముఖ్యమంత్రి అన్నారు

అమ్మకం పన్ను బకాయాలు

రాష్ట్రంలో అమ్మకం పన్ను బకాయాలు మొత్తం కలిపి దాదాపు 2.5 కోట్ల దాకా ఉంటాయని, అందులో 1.5 కోట్ల రూపాయలు మాత్రం వసూలు చేయదగినవిగా ఉన్నాయని ఆర్థిక మంత్రి శ్రీరామ బ్రహ్మానంద రెడ్డి తెలిపారు.

ఏరో నాటికల్ యింజనీరింగు కోర్సు ప్రవేశపెట్టే యోచన

రాష్ట్రంలోని ఇంజనీరింగు కళాశాలలో ఏరో నాటికల్ యింజనీరింగ్ కోర్సు ప్రవేశ పెట్టడానికిగల అవకాశాలను పరిశీలించేందుకు ఒక కమిటీ నియమించ బడిందని, ఆ కమిటీ నివేదిక ఇంకా రావలసి ఉందని విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు శ్రీ పి. ఓ. వత్యకారాయణరావు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ అన్నారు.

జిల్లాలలో సాయం కళాశాలల ఏర్పాటుకు యూనివర్సిటీ వ్యతిరేకత

జిల్లాలలో సాయం కళాశాలలు ఏర్పాటు చేయడానికి ఉస్మానియా యూనివర్సిటీ అనుకూలంగా లేదని విద్యామంత్రి శ్రీ ధర్మభిక్షం ప్రశ్నకు జవాబు చెబుతూ అన్నారు. ప్రభుత్వం ముందు ప్రతిపాదనలు వస్తే నల్లగొండ జాగార్జున కళాశాలలో సాయంకాలతరగతులు ప్రారంభించే విషయమై ప్రత్యేక అవసరాల దృష్ట్యా ఆలోచన జరగలదని అయన అన్నారు.

ఇతర యూనివర్సిటీలలో పరిస్థితేమిటని ప్రశ్నించగా శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ అనంతపూర్ అర్బన్‌కాలేజీ సాయం కళాశాలను అనుబంధ విద్యాసంస్థగా పరిగణించిందని ఆంధ్ర యూనివర్సిటీ విజయవాడలోని యస్. ఆర్. ఆర్. సి. వి. ఆర్ ప్రభుత్వ కళాశాలలోను, విశాఖపట్నంలోని మిసెస్ ఏ. వి. యస్. కళాశాలలోను సాయంకాల తరగతులు ప్రారంభించ డానికి అనుమతి నిచ్చిందని మంత్రి తెలియజేశారు.

నిజామాబాదులో బాలికల పాఠశాలా భవనం

నిజామాబాదులోనిబాలికలపాఠశాలా భవనం పాఠశాల విద్యార్థినుల సంఖ్య దృష్ట్యా సరిపోకుండా ఉన్నదనీ, యోతగ

కార్మిక, ఫ్యాక్టరీల, ఉద్యోగశాఖలపద్దులసమర్పణ

(తొలి పేజీ తరువాయి)

సంబంధించిన విషయంలో కార్మికులకు న్యాయాన్ని చేకూర్చే ఉద్దేశంతో చేసిన వివిధ శాసనాలన్నింటినీ ఈ శాఖ అమలు పరుస్తున్నది.

పరిశ్రమల శాఖ పథకాన్ని చాలవరకు పిల్చుందిని పటిష్టం చేయడం కార్మిక సంక్షేమం, కార్మికుల విద్యకోసం ఉద్దేశించబడినాయి.

పారిశ్రామిక సంబంధాలు

పారిశ్రామిక వివాదాలను మరింత త్వరితంగాను సమర్థవంతంగాను పరిష్కరించే ఉద్దేశంతో కార్మికశాఖకు చెందిన సామరస్యయంత్రాంగాన్ని మరో ముగ్గురు ప్రాంతీయ అసిస్టెంటు లేబరు కమీషనర్లను ముగ్గురు లేబరు ఆఫీసర్లను నియమించడంద్వారా పటిష్టం చేయడం జరిగింది. ఈ సంవత్సరం సామరస్యాన్ని సాధించడానికై చేపట్టిన 266 వివాదాలలో దాదాపు 125 వివాదాలను ఈ యంత్రాంగం పరిష్కరించింది. తీర్పు కోసం 79 కేసులను పారిశ్రామిక ట్రిబ్యునలుకు. కార్మిక న్యాయస్థానాలకు పంపించడం జరిగింది. నాలుగు కేసులలో తమంత శాసన మధ్యవర్తిత్వానికి పార్టీలు ఒప్పుకొన్నారు.

ఈ 8 సంవత్సరాలలో గత్యంతరం లేక యజమానులను ప్రాసిక్యూట్ చేయడానికి ప్రభుత్వం ఉత్తరువు చేసింది అవార్డులను అమలు జరపనందున ఏడు సందర్భాలలోను, పనుల సంఘాన్ని ఏర్పరచనందుకు ఒక సందర్భంలోను పై చర్య తీసికొనడం జరిగింది.

ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో పారిశ్రామిక ఒప్పందం తీర్మానాన్ని కట్టుదిట్టంగా అమలు పరచేటందుకు అవసరమైన చర్యలన్నిటినీ ఈ శాఖవారు తీసుకున్నారు. ఈ విషయంలో కార్మికులు, యజమానులు ప్రవర్తించిన తీరు ప్రోత్సాహకరంగా ఉన్నది. తీర్మానం ఆమోదించబడిన తరువాత సవాలు కొన్ని చిన్న చిన్న కేసులు మినహా సమ్మెలేవీ జరగలేదు. రాష్ట్రంలో కార్మిక పరిస్థితి ఎంతో ప్రశాంతంగా ఉన్నది.

అత్యవసరోత్పత్తి సంఘాలు

రాష్ట్రానికి ఒక అత్యవసరోత్పత్తి సంఘాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇంతవరకు ఈ రాష్ట్ర అత్యవసరోత్పత్తి సంఘ సమావేశాలు రెండు జరిగాయి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజారక్షణ సమితి యొక్క ధరలు-ఉత్పత్తి ఉపసంఘం మధ్య, రాష్ట్ర అత్యవసరోత్పత్తిసంఘం మధ్య సన్నిహిత సంబంధం ఉండడం అవసరమని భావించినందువల్ల ప్రభుత్వం రెండవ కార్యదర్శిని లేదా కమీషనరును వదరు ఉపసంఘంలో సభ్యులుగా నియమించింది.

కార్మికుల, యజమానుల ప్రతినిధులతో రాష్ట్రంలోని 32 పారిశ్రామిక సంస్థల్లో కూడ ఈ అత్యవసరోత్పత్తి సంఘాలు ఏర్పాటు చేయబడినాయి ఈ సంఘాలు తరచు సమావేశాలు జరిపి ఉత్పత్తి అధికం చేయడానికి, ఖర్చులను దుబారాను తగ్గించడానికి మార్గాలను అన్వేషిస్తాయి.

పారిశ్రామిక సంస్థలలో ఏర్పాటు చేసిన అత్యవసరోత్పత్తి సంఘాలు ఆ సంస్థలలో పనిచేస్తున్న కార్మికులకు కలిగే చిన్న చిన్న ఇబ్బందులన్నింటిని, పరిష్కరిస్తాయి ఎందుకంటే ఈ చిన్న చిన్న ఇబ్బందులు ఉత్పత్తికి హానికరంగా పరిణమించవచ్చు. కొన్ని ఇతర పరిశ్రమల విషయంలో కూడా ఇటువంటి 28 అత్యవసరోత్పత్తి సంఘాలను ఏర్పాటు చేయడం జరుగుతున్నది.

వాడకందార్ల సహకారసంఘాలు

800 లేక అంతకుపైగా కార్మికులు పని చేస్తున్న పారిశ్రామిక సంస్థలలో వాడకందార్ల సహకారసంఘాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. 800 కు తక్కువగా కార్మికులను నియమించి పటువంటి పారిశ్రామిక సంస్థలుండే పారిశ్రామిక ఎస్టేట్లలో రెండులేక అంతకంటె ఎక్కువ సంస్థలను తోడించి వాటి కార్మికులకు ఒక వాడకందార్ల సహకార సంఘాన్ని ఏర్పాటుచేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

భారతప్రభుత్వం సూచించిన పద్ధతుల ననుసరించి 44 సంస్థలో సహకార పరపతి-వాడకందార్ల సంఘాలను ఏర్పాటు చేయడానికి కార్మిక శాఖ ద్వారా ప్రస్తుతం ప్రయత్నాలు జరుగుతున్నాయి 1963 మార్చి ఆఖరుకాటికి ఈ 44 పెద్ద సంస్థలలో చాలా కాటికి స్వంత వాడకందార్ల సహకార సంఘాలు ఉంటాయని ఆశించబడుతున్నది.

త్రైపాక్షిక సంఘాలు

సూర్కెటు ప్రాంతాలలో పనిచేసే హమాలీల పని స్థితిగతులను గురించి విచారించడానికి ఏర్పాటు చేసిన సంఘంయొక్క సభ్యులలో ఒకరు విదేశాలకు వెళ్లిన కారణంగా ఈ సంఘం వారు పశాలలో తమ పనిని ప్రారంభించలేక పోయారు. ఇందువల్ల ఈ సంఘపు కాలపరిమితి 1963 ఏప్రిల్ 6 వ తేదీవరకు పొడిగించబడింది

రాష్ట్రంలో ఉన్న వివిధ పరిశ్రమలలో పనిచేస్తున్నవంటి కాంట్రాక్టు కార్మిక పనిస్థితిగతులను విచారించే నిమిత్తం ప్రభుత్వం మరో సంఘాన్ని ఏర్పాటుచేసింది. ఈ సంఘం తమ పనిని త్వరలోనే ప్రారంభించగలదని ఆశించబడుతున్నది.

వేతనాల సంఘం సిఫారసులు

సిమెంటు, పంచదార గుడల పరిశ్రమలకు సంబంధించి వేతనాల సంఘాలు చేసిన సిఫారసులను దాదాపు కార్మికులు సంతృప్తి చెందేటటుగా మేనేజిమెంటు అమలు పరిచాయి వీనికి సంబంధించి జరిగిన లోటుపాట్లు గురించి వచ్చిన స్వల్పమైన ఫిర్యాదులను కొన్నింటిని కార్మిక సంఘాల వారు ప్రగతి విర్గాయక నిర్వహణ సంఘం వారి దృష్టికి తేవటం జరిగింది. వీటిని విచారించడం జరుగుతున్నది. జనపనార వేతనాల సంఘం వారు చేసిన మధ్యంతర సిఫార్సులను జనపనార మిల్లులన్నిటి కూడ అమలు జరిపాయి.

సమష్టి సంప్రదింపుల సంఘం

ప్రభుత్వ పారిశ్రామిక సంస్థలలో సమష్టి సంప్రదింపుల సంఘాన్ని (ఉభయ పక్షాలకు ప్రాతినిధ్యం వహించే సంప్రదింపుల సంఘం) ఏర్పాటుచేసే విషయం ప్రభుత్వ పరిశీలనలో వుంది. పల్లికు వర్కర్ల శాఖ విషయంలో మాత్రం అట్లాంటి సంఘం ఏర్పడేవరకు కార్మికుల కమీషన్లను తీర్చడానికి గాను కమీషనరును చీఫ్ ఇంజనీరు అప్పుడప్పుడు కలుసుకోవాలని ప్రభుత్వం ఉత్తర్వు లేసింది.

హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను, రాష్ట్రంలోని ఇతర పెద్ద పెద్ద మునిసిపాలిటీలు జాయింటు స్టాఫ్ కౌన్సిళ్ళను ఏర్పాటు చేసే విషయంలో తగు చర్యలు తీసుకుంటున్నాయి.

పరివర్తన నియమావళి

కార్మిక సంఘాలలో అంతర్గతంగా పనిచేసే తగాదాలకు పరిష్కార నియమావళి నమరించి పరిష్కరించటానికి గాను ప్రభుత్వం వారు ఒక కమిటీని ఏర్పాటు చేశారు.

ఆంధ్రప్రదేశ్ కార్మికుల సమ్మెరిహారపు కమీషనరు ముందు తమ కేసులను నడుపుకోవటంలో సహాయ పడటానికి గాను ఈ సంవత్సరం ఆరు సందర్భాలలో ప్రభుత్వ ఖర్చుతో కార్మికులకు న్యాయ సహాయం అంద జేయబడింది.

కార్మిక సంఘాలు

భారత కార్మిక సంఘాల చట్టం కింద మన రాష్ట్రంలో మొత్తం 619 కార్మిక సంఘాలు ఈ సంవత్సరారంభంలో వున్నాయి. ఈ సంవత్సరంలో 109 సంఘాలు రద్దు చేయబడ్డాయి

(మిగతా 6వ పేజీలో)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే గ్యారంటీ ఇవ్వబడిన డిబెంచరు

ది ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ సెంట్రల్ లాండ్ మార్టగేజ్ బ్యాంక్ లిమిటెడ్

తంతి: "ANMORBANK" ఫోన్: 34939

అధ్యక్షులు: శ్రీ కాసు వెంగళరెడ్డి, ఎమ్. పి.

చెల్లించబడిన పెట్టుబడి రిజర్వులు: రు. 150.79 లక్షలు

XIX సిరీస్ డిబెంచర్లు

	సెటు	వడ్డీరేటు	కాలం	మొత్తం	జారీదేల
i	సెట్టు	4.50 %	8 ఏండ్లు	రు. 80 లక్షలు	99
ii	సెటు	4.75%	15 ..	రు. 120 ..	99

1963 మార్చి 31 వ తేదీనుంచి చందాలపట్టీ తెరువబడుతుంది. నోటీసు లేకుండా 1963 మార్చి 30 వ తేదినగాని లేక ఈలోపుగా సిరీస్ మొత్తం సమాలయితే వెనువెంటనే గాని చందాల పట్టిక మూసివేయబడుతుంది.

డిబెంచర్లకు:

1) అసలు వడ్డీ తిరిగి చెల్లించే విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్తి గాను లేదా తమకు గ్యారంటీ నిస్తుంది.
2) ఇన్సూరెన్సు మరియు బ్యాంకింగ్ కంపెనీల చట్టంక్రింద అనే ట్రస్టీ సెక్యూరిటీలు ఆమోదాన్ని పొందిన సెక్యూరిటీలు.
3) ఆదాయ పన్ను మినహాయించబడదు.
4) డిబెంచర్ ట్రాన్స్ఫర్ డీడ్ పై సాంపు డ్యూటీ ఉండదు.
5) డిబెంచర్ విడుదలకోసం బ్యాంకు ఒక "సింకింగ్ ఫండ్"ను ఏర్పాటు చేస్తుంది

దరఖాస్తులతోపాటు పూరి మొత్తాన్ని హైదరాబాదు విజయవాడ మధ్యగల తొలి బ్రాంచీలలో ఏ బ్యాంకు పేరుమీదనైనా డ్రాఫ్టు లేక చెక్కు రూపంలో పంపాలి, ఇతర వివరాలు దరఖాస్తు ఫారాలు సెక్రటరీ నుంచిగాని బ్యాంకరు బ్రోకరెవరినుంచైనా పొందవచ్చును.

ఎం. దత్తాత్రేయులు, సెక్రటరీ

ఆర్థిక గణాంక శాఖ డైరెక్టరేట్ కార్యాలయంలో ప్రొగ్రెసివ్ అసిస్టెంట్ 14వ బట్టు శిక్షణ తరగతుల ముగింపు సందర్భంగా ఈ నెల 18వ తేదీన రాష్ట్ర ప్లానింగ్ మంత్రి డాక్టర్ యమ్ చెన్నారెడ్డి ప్రసంగించినప్పటి దృశ్యం

దేశవ్యాపంగా మద్య నిషేధం అమలు

పరిణామక్రమంగా సాధ్యం కాక పోవచ్చునని శ్రీ శాస్త్రి వివరణ

న్యూఢిల్లీ మార్చి 20 పి. టి. ఐ.

మూడవ పంచవర్ష ప్రణాళికాంతం నాటికి దాదాపు అన్ని రాష్ట్రాలలో మద్యనిషేధం అమలు పరచాలన్న లక్ష్యం పూర్తిగా సాధ్యమే విషయంలో కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి సందేహం ప్రకటించారు.

మద్య నిషేధం అమలు పరచడానికి ప్రభుత్వం దశల వారీ కార్యక్రమం సిద్ధం చేసిందని, ఈ విషయాన్ని గూర్చి పరిణామశీల సంఘం హోంశాఖ సలహాతో పరిశీలన జరుపుతున్నదని శ్రీ శాస్త్రి, శ్రీ అమర్ నాథ్ విద్యాలంకార్ ప్రశ్నకు సమాధానంచెబుతూ అన్నారు

మద్యనిషేధ కార్యక్రమాన్ని అమలు పరచడంలో కలుగుతున్న ఇబ్బందులను పరిశీలించడానికి ఒక అనధికార సంఘాన్ని నియమించాలని ముఖ్య మంత్రుల సమావేశంలో నిర్ణయం గైకొనబడిందని శ్రీ శాస్త్రి శ్రీమతి పాలితి నిగమ్ ప్రశ్నకు సమాధానం చెబుతూ తెలిపారు. ఈ సంఘం నివేదిక సమర్పించడానికి ఎక్కువ సమయం తీసుకోదని కూడా ఆయన అన్నారు

మద్య నిషేధం అమలు జరుగుతున్న తీరులో లోపాలున్న విషయం ఆయన అంగీకరిస్తూ మొత్తం మీద చూస్తే మద్య నిషేధం వల్ల ప్రజలకు మేలే జరిగిందన్నారు.

మద్య నిషేధం అమలులో ఉన్న ప్రాంతాలకి ప్రక్కనే నిషేధం లేకుండా ఉండడం వల్ల మద్య నిషేధ కార్యక్రమానికి దెబ్బ తగులుతుందన్న విషయాన్ని ప్రభుత్వం గమనిస్తున్నదా అని శ్రీ డి సి శర్మ ప్రశ్నించారు.

పథకాన్ని అమలు పరచడంలో కలుగుతున్న అవరోధాలలో అదికూడా ఒకటి రాష్ట్రం అంగీకారం లేదన్న వ్యక్తికి మద్య నిషేధాన్ని కచ్చితంగా అమలుపరిచి తీరాలన్నది ప్రభుత్వధృక్పథం కాదన్నది సభ్యులు గమనించాలి అయితే పొరుగు రాష్ట్రాల మధ్య పరస్పర సహాయ సహకారాలు ఉండడం అవసరం రెండురాష్ట్రాలూ సమావేశమై చర్చించుకొనేటట్లయితే కార్యక్రమాన్ని అమలు పరచడం సులభమవుతుంది-అని శ్రీ శాస్త్రి అన్నారు

శ్రీ శర్మ వేసిన ప్రశ్నకు సమాధానం చెబుతూ దొంగసారా కాపు మితిమీరి పోయిందన్న సంగతి తమకు తెలియదన్నారు శ్రీ శాస్త్రి.

ఆ మాటకొస్తే మద్య నిషేధం అమల్లో లేని ప్రాంతాల్లో కూడా దొంగసారా కాపు జరుగుతున్నదని కూడా ఆయన అన్నారు.

ఒకపారి ప్లానింగ్ కమిషన్ ఇచ్చిన అంకెల్ని పేర్కొన్నాను. ఆ అంకెల్ని మరోవరం వారు అంగీకరించ లేదు కాబట్టి ఇందాక నేను ప్రసావించిన కమిటీ ఈ విషయాన్ని సమగ్రంగా పరిశీలించి తేల్చి చెప్పిన తరువాత గాని నేను అంకెల్ని పేర్కొన దలచుకోలేదు అని ఆయన అన్నారు.

మద్య నిషేధ విధానాన్ని రద్దు చేయడానికి అత్యవసర పరిస్థితి వల్ల సంక్రమించిన అధికారాలను ప్రభుత్వం వినియోగిస్తుందా అని శ్రీ సింధ్యా ప్రశ్నించగా ఆ విషయాన్ని మేం పరిశీలించ లేదని శ్రీ శాస్త్రి అన్నారు

రాష్ట్రపతి హృషీకేశ్ రాక

హృషీకేశ్, మార్చి 20

రాష్ట్రపతి రాధాకృష్ణన్ నేటి ఉదయం ఇక్కడికి వచ్చారు. ఉత్తరప్రదేశ్ గవర్నర్ శ్రీ విశ్వనాథ్ దాస్ ప్రభృతులు ఆయనకు స్వాగత మిచ్చారు.

తూర్పు పాకిస్తాన్ తుఫాన్ లో 18 మంది మృతి

100 మంది గాయపడినట్టు అధికార వార్తలు

ఢాకా, మార్చి 20 (పి. టి. ఐ)

మైమెన్‌సింగ్ జిల్లా నెత్రకోన సబ్ డివిజన్ లో గత వారం సంభవించిన తుఫాను బీభత్సంలో 18 మంది మరణించారని దాదాపు వంద మంది గాయపడ్డారని అధికారికంగా ప్రకటించారు.

వడగళ్ళవాన, తుఫాన్ వల్ల రాకపోకలకు అంతరాయం కలిగింది, రైళ్ళు పట్టాలు తప్పిన ఫలితంగా పలువురికి గాయాలు తగిలాయి

కాలేజి పాఠశాలల భవనాలు, జరుము గిడ్డంగులు. మార్కెట్ ప్రాంతాలకు చాలా నష్టం వాటిల్లినందున మృతుల సంఖ్య ఎక్కువగానే ఉండవచ్చునని భావిస్తున్నారు. పవర్ సప్లయ్ కు తీవ్ర నష్టం వాటిల్లిన ఫలితంగా విద్యుచ్ఛక్తి సరఫరా పూర్తిగా నిలిచిపోయింది.

రాష్ట్రగవర్నర్ సోమనారం వాడు నెత్రకోన సందర్శించారు.

రష్యా సహాయంతో రాష్ట్రంలో మరికొన్ని పరిశ్రమల స్థాపనపై యోచన

సోవియెట్ దౌత్యాధికారి శ్రీ ఇవాన్ బియాకోవ్ వెల్లడి

హైదరాబాద్, మార్చి 20 (పి.టి.ఐ)

ఇండియా, చైనా సరిహద్దు వివాదం శాంతియుతంగా పరిష్కారం కావాలన్నదే రష్యా అభిమతమని మద్రాస్ లోని సోవియట్ కౌన్సిల్ జనరల్ ఇవాన్ బియాకోవ్ వెడెక్కడఅన్నారు సైనిక బలంతో ఈ సమస్యను పరిష్కరించ జూపడం ఉభయ దేశాలకు శ్రేయస్కరం కాదని ఆయన అన్నారు.

శ్రీ ఇవాన్ బియాకోవ్ నగరానికి రావడానికిదే ప్రథమం లేక వ్యూ అతిథి గృహంలో విలేకరులతో ముచ్చటిస్తూ ఆయన పై విధంగా అన్నారు

సరిహద్దు సంఘర్షణ విషమించడం ఉభయదేశాలకు హానికరమనే విషయం తను ప్రభుత్వం స్పష్టంగా తెలిపినట్టు బియాకోవ్ అన్నారు ఇతర దేశాల అంతరంగిక వ్యవహారాలలో జోక్యం కల్పించుకోవడం రష్యావిధానం కాదని ఆయన అన్నారు

ఈ వివాదాన్ని పరిష్కరించుకోవలసింది ఇండియా చైనా లే గనక రష్యా ఏ విధమైన చర్యలను ప్రతిపాదించలోనడం లేదని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి ప్రభృతులతో ఇవాన్ చర్చలు

శ్రీ ఇవాన్ బియాకోవ్ నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి, పరిశ్రమలశాఖ మంత్రి రష్యా సహాయంతో విసన్ నగర వద్ద నిర్మితమౌతున్న గుండుల ఫ్యాక్టరీ ప్రధానాధికారి ప్రభృతులతో చర్చలు జరిపారు. శ్రీ ఇవాన్ బియాకోవ్ రాష్ట్ర గవర్నర్‌ను కూడా కలుసుకొన్నారు.

విసన్ నగర్ లో ఫ్యాక్టరీ నిర్మాణ స్థలాన్ని ఆయన దర్శించారు

రష్యా సహాయంతో రాష్ట్రంలో మరికొన్ని ఇతర పరిశ్రమలను కూడా నెలకొల్పే అవకాశం ఉన్నదా అని ప్రశ్నించగా కొన్ని పథకాలేవో పరిశీలనలో ఉన్నాయనీ ప్రస్తుతం అంతకు మించి వివరాలు జాబేమీ పేర్కొనజాలనని శ్రీ బియాకోవ్ అన్నారు

సింథటిక్ గుండుల ఫ్యాక్టరీ నిర్వహణలో ప్రత్యేక శిక్షణపొందే నిమిత్తం వచ్చేనెలలో 100 భారతీయ సాంకేతికులు రష్యాకు వెళ్ళనున్నారని ఆయన పేర్కొన్నారు.

ఢిల్లీకి నూతన పాలక వ్యవస్థ

నెలాఖరులోగా ప్రభుత్వం నిర్ణయం

న్యూఢిల్లీ మార్చి 20(పి.టి.ఐ.)

ఢిల్లీ పాలక వ్యవస్థ భవితవ్యం పై కేంద్ర ప్రభుత్వం మాసంలోఖరులోగానే నిర్ణయం తీసుకోగలదని కేంద్ర హోం మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు లోకసభలో శ్రీ ప్రకాశ్ వీర్ శాస్త్రి ఇంకా ఇతర సభ్యులడిగిన ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు.

ప్రభుత్వ ప్రతిపాదనల ధోరణి ఎట్లుంటుందో తెలియజేయాలని సభ్యులు కోరగా కేవలం పాలనావ్యవస్థలో కొన్ని లోపాలు కన్పించినందు వల్ల మార్పు చేయ దలుస్తున్నామని సభ్యులు అనుకొంటున్నట్టు తోస్తున్నది. వ్యవస్థను మార్చడానికి ఇతరకారణాలున్నాయని కేంద్ర హోం మంత్రి అన్నారు.

ఢిల్లీ న్యూఢిల్లీ-రెంటికీ కలసి నూతన వ్యవస్థ ఏర్పాటు చేస్తారా అని శ్రీ డి.సి. శర్మ ప్రశ్నించగా ప్రతిపాదనలు రూపొందించేటప్పుడు ఈ విషయాన్ని కూడా దృష్టిలో పెట్టుకొంటాం అని ఆయన అన్నారు.

రాష్ట్రంలో సహకారోద్యమ ప్రగతి

శ్రీ బ్రహ్మానందరెడ్డితో మిశ్రా చర్చలు

హైదరాబాదు, మార్చి 20

నేడు ఇక్కడి కేంద్ర సమాజాభివృద్ధి శాఖ ఉపమంత్రి శ్రీ డి యస్ మిశ్రా నేడు రాష్ట్ర ఆర్థిక, సహకార శాఖా మాత్యులు శ్రీ బ్రహ్మానంద రెడ్డితో సహకారోద్యమ ప్రగతిని గురించి స్థూలంగా చర్చలు జరిపారు.

అంతకుముందు కేంద్ర ఉపమంత్రి ఆంధ్రప్రదేశ్ లాండ్ మార్టిగేజ్ బ్యాంకు కేంద్రప్రభుత్వం వెలకొల్పిన సహకారస్టోర్స్ తదితర సంస్థలను సందర్శించారు.

ఇండియా, పాకిస్తాన్ కు ఆర్థిక, సైనిక సహాయం

కొనసాగించడం అవసరమని హారిమన్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, మార్చి 20 (ఎ. యఫ్. పి.)

ఇండియా పాకిస్తాన్ దేశాలు రెండింటికీ ఆర్థిక సైనిక సహాయాలను కొనసాగించడం అమెరికా ప్రభుత్వం విదేశాంగ శాఖ దూర ప్రాచ్య వ్యవహారాల ఉపమంత్రి అవరెల్ హారిమన్ నేడిక్కడ అన్నారు

నేషనల్ ఫార్మర్స్ యూనియను వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ చైనాకు వ్యతిరేకంగా సాగిస్తున్న పోరాటంలో ఇండియాకు సహాయం చేస్తున్నాము అయినప్పటికీ కూడా ఇండియా పాకిస్తాన్ దేశాలు తమ వివాదాలను పరిష్కరించుకొనే పక్షంలో ఆ రెండు దేశాలకుమరింతగా భద్రత చేకూరుతుందని సూచించాము అంటే వారు భయపడుతూ కాశ్మీర్ వివాదాన్ని పరిష్కరించుకోవాలనే దాని అర్థం" అని హారిమన్ అన్నారు

ఇండియా పాకిస్తాన్ దేశాలు పరస్పరం సహకరించుకొనే పక్షంలో "పాకిస్థానంగా అపార జనబలం అంటే ఉత్తమ సైనిక సంప్రదాయాలు కల 50 కోట్ల ప్రజానీకం, సాధారణికి పెరిగిందే పారిశ్రామిక పాటవం ఏర్పడి ఈఉపఖండానికి కమ్యూనిస్టులనుంచి సంభవించే ప్రమాదాన్ని అయితా ఎదుర్కొనేందుకు వీలు కలుగుతుంది" అని హారిమన్ వివరించారు.

ఈ రెండు దేశాలు తమ స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకొనే నిమిత్తం ఉభయులకు అమెరికా ఆర్థిక, సైనిక సహాయాన్ని కొనసాగించాలని ఆయన అన్నారు,

రిటైరైన వైద్యుల పునర్నియామంకిపై ప్రభుత్వ పరిశీలన

న్యూఢిల్లీ మార్చి 20 (పి.టి.ఐ.)

గౌరవ వేతనాలు గృహవసతి సౌకర్యాలను కల్పించడంద్వారా ఉద్యోగం నుండి రిటైరు అయిన వైద్యులను తిరిగి నియమించే విషయాన్ని గురించి ప్రభుత్వము పరిశీలిస్తున్నదని కేంద్ర ఆరోగ్య మంత్రి డాక్టరు సుశీలానయ్యరు నేడు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సంఘ సమావేశంలో చెల్లడించినట్లు తెలుస్తున్నది

తాము చేసిన సేవలకు ప్రతిఫలంగా వారు పింఛన్లను పొందుతున్నందుకు, ఈ పరిశీలనగురించి పరిశీలిస్తున్నామని ఆమె అన్నారు.

ఆరోగ్యపథకాలకింద రాష్ట్రాలకు కేంద్రం యిచ్చిన గ్రాంటుల వినియోగంపై గట్టి పర్యవేక్షణ ఉండాలని ఆమె కమిటీకి తెలిపారు.

వ్యవసాయం యితర రంగాలకు, బడ్జెట్ లో కేటాయించిన మొత్తాలకన్నా ఎక్కువ నిధులను ఉపయోగిస్తుండగా, ఆరోగ్యపథకాలకు కేటాయించిన మొత్తాలలో చాలావరకూ నిరుపయోగంగా పడిఉన్నట్టు తెలిందని ఆమె అన్నారు.

కుటుంబ నియంత్రణ కార్యక్రమాల వల్ల సత్ఫలితాలు కలిగాయని అన్నారు.

ముందుగా ఈ కమిటీ బడ్జెట్ లో ఆరోగ్యపథకాలకు 1963-64లో జరిగిన కేటాయింపులపై చర్చించబడింది

నగర మేయర్ తో సోవియెట్ దౌత్యాధికారి సమావేశం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ మార్చి 20

మద్రాసులోని సోవియెట్ యూనియన్ కాన్సుల్ జనరల్ శ్రీ ఇవాన్ యస్. బియాకోవ్ తన అంతరంగిక కార్యదర్శితో కలిసి నేడు నగర మేయర్ శ్రీమతి కుముదిని దేవిని కలసికొన్నారు.

ముఖ్యమైన పౌర సమస్యల గురించి, రష్యాలో వాటి నిర్వహణ పద్ధతిగురించి కౌన్సిల్ జనరల్ 40 నిముషాల పాటు మేయర్ తో చర్చలు జరిపారు.

రాష్ట్ర సమాచార శాఖ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ శ్రీ మహారాజ్ కరణ్ కూడ ఈ చర్చలకు హాజరైనారు

శ్రీ అపహరణ నేరంలో నిందితుల రిమాండ్ కు ఉత్తరువు

హైదరాబాద్, మార్చి 20

గోల్కొండ ప్రాంతంలో గత వారం శ్రీ అపహరణ నేరానికి సంబంధించిన నలుగురు నిందితులను జుడిషియల్ కస్టడీలో ఉంచవలసినదిగా 7వ మెజిస్ట్రేటు శ్రీ జమాలుద్దీన్ నేడు ఉత్తరువు చేశారు. ఆ నలుగురూ ఒక నిందితుడు రామచందర్ సింగ్ బెయిల్ కొరకు దాఖలు చేసిన దరఖాస్తును మేజిస్ట్రేటు త్రోసిపుచ్చారు.

నిందితులను చూడాలనే అభిలాషతో అనేక మంది ప్రజలు నేడు కోర్టుకు హాజరైనారు.

వచ్చేనెల 3వ తేదీ వాటికి కేసు వాయిదా పడింది.

రాష్ట్రాలకు ఇచ్చిన గ్రాంటుల సక్రమ వినియోగానికి చర్యలు

కేంద్రప్రభుత్వానికి పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సూచన

న్యూఢిల్లీ, మార్చి 20 (పి.టి.ఐ.)

రాష్ట్రాలకు మంజూరుచేసిన గ్రాంటులు ఆ యా కార్యాలయాలకు సక్రమంగా వినియోగమయ్యే పద్ధతులను రూపొందించవలసినదిగా పబ్లిక్ అకౌంట్స్ కమిటీ కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది.

ఈ కమిటీ 9వ నివేదికను నేడు లోక్ సభకు సమర్పించడం జరిగింది.

పర్యుక్యులర్ జారీచేయడంలో ప్రభుత్వము రెండేళ్ళుగా ఆలస్యం చేసిన ఫలితంగా రాష్ట్రాలకు గ్రాంటుల రూపంలో యిచ్చిన కోట్లకొలది ధనం ఏ పద్ధతిలో వినియోగించారన్న విషయమై ఆడిట్ పరిశీలనకు అవకాశం లేకపోయిందని నివేదిక పేర్కొనింది

రాష్ట్రాలకు మంజూరుచేసిన గ్రాంటులు ఆ యా కార్యాలయాలకు వినియోగమైనదీ లేనిదీ తనిఖీ చేయడానికి పరిపాలనా సంబంధమైన కొన్ని చిక్కుల కారణంగా తనకు సాధ్యం కాలేదని ఆడిటర్ జనరల్ తెలియపరచారనికమిటీ నివేదికలో పేర్కొనింది.

పశ్చిమ రాజ్యాల సహాయం

లోక్ సభలో కమ్యూనిస్టు జనసంఘం సభ్యులమధ్య వాగ్వివాదం

న్యూఢిల్లీ, మార్చి 20 (పి.టి ఐ)

నేడు లోకసభలో అప్రాప్రియేషన్లు పై చర్చ జరుగుతున్న సందర్భంలో ఇండియాకు పశ్చిమ రాజ్యాల సహాయం అవినీతి చర్యలకు సంబంధించి మంత్రులపై వచ్చిన ఫిర్యాదులకు వివరించడానికి ఉన్నతాధికారులు గల కమిటీని నియమించాలన్న ఆ విషయాలపై కమ్యూనిస్టు జనసంఘం సభ్యుల మధ్య తీవ్ర వాగ్యుద్ధం చెలరేగింది

పశ్చిమ రాజ్యాల వారు తాము సహాయంచేసే అయుధాల వాడకంపై తనిఖీ పరిశీలనలకు విధించిన షరతులు భారతదేశ సార్వభౌమ ప్రతిపత్తి భంగకరంగా ఉన్నవని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ భూపేష్ గుప్త వాదించగా చైనాతో పోరాడటానికి సేకరించిన ఆయుధాలను పాకిస్థాన్ పై ఉపయోగించకుండా ఉండేందుకై హామీనిపొందే ఉద్దేశ్యంతోనే ఈ షరతులను పెటారని జనసంఘం సభ్యుడు (శ్రీ ఎ. బి. వాజ్ పేయ్ అన్నారు.

పోరుగుపడున్న తమ శక్తివంతమైన కమ్యూనిస్టు రాజ్యంతో పోరాడలేని బలహీన స్థితిలో భారత దేశాన్ని ఉంచేదుకే మిత్రరాజ్యాల నుండి అది సహాయాన్ని పొందకుండా విరోధించడానికి భారత కమ్యూనిస్టు పార్టీ ప్రయత్నాలను చేస్తున్నదని ఆయన అన్నారు.

ఇదంతా పట్టి అబద్ధం అని శ్రీ భూపేష్ గుప్త మట్టిగా అరిచారు.

తటస్థ విధానాన్ని కమ్యూనిస్టుల సమర్థించడం కూడా కంగ్రెస్సుదమైన విషయమని అంటూ, ఇండియా సోవియెట్ కూటమిలో చేరినట్లైతే వారు సంతోషిస్తారా అని అన్నారు

శ్రీ భూపేష్ గుప్తా మాట్లాడుతూ, ఆ విధంగా జరిగితే సంతోషిస్తామని తటస్థ విధానం కొనసాగినట్లైతే మాకు సంతోషిస్తామని. శ్రీ వాజ్ పేయ్ పేర్కొన్న విదేశాంగ విధానాన్ని పాటాళంలో పూర్తి పెడితే మరి బాగా సంతోషిస్తామని అన్నారు

జనసంఘం వాయకుడు ప్రసంగిస్తూ కమ్యూనిస్టు చైనా ఇండియా పై బాహాటంగా దాడిజరిపినందువల్ల మిత్రరాజ్యాల నుండి సైనిక సహాయాన్ని కోరక తప్పలేదని అన్నారు.

సహకారాలపై ఫ్రాన్స్ అణ్వస్త్ర పరీక్షపట్ల రజిక్ ఆక్షేపణ

జెనీవా మార్చి 20 (రాయిటర్)

సహారా ప్రాంతంలో ఫ్రాన్స్ అణ్వస్త్ర పరీక్ష జరపడంపట్ల ఐక్య అరబ్ రిపబ్లిక్ నేడు నిరాయుధీకరణ మహాసభలో తీవ్ర ఆక్షేపణ తెలిపింది.

ఫ్రాన్స్ చర్య "మన ధ్యేయాల పూర్తిగా విరుద్ధం మన వృత్తికి సవాలు" అని ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రతినిధి 17 రాజ్యాల నిరాయుధీకరణ సభలో విమర్శించారు.

నటరాజ్ స్పిన్నింగ్ అండ్ వీవింగ్ మిల్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ కార్యాలయం: 1-2-412/21 (ప్రొవిజనల్)

గగన్ మహాల్ రోడ్ హైదరాబాద్-29

ప్రధాన కార్యాలయం: ఇండియన్ ఛాంబర్ బిల్డింగ్స్,

ఎస్ప్లనేడ్ మద్రాస్-1

1956 కంపెనీచట్టం 1లోని 412వ సెక్షన్ క్రింద నోటీసు

కంపెనీ సాధారణ సమావేశంలో ఆమోదించిన చిట్టు ఒప్పందంలోని షరతులపై మెసర్స్ పి. సూర్యనారాయణ అండ్ సన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని మేనేజ

వ్యాపార సరళి

కొత్తూరు సీతయ్య గుప్త
ఫోన్ : 41255
100 కిలోగా 9ముల తూకం
బుధవారం 20-3-1963

వన్నె బియ్యం కొ:	50-00	60-00
వన్నె బియ్యం పా:	60-00	75-00
కొడు బియ్యం	47-00	49-00
వరంగల్ సూపర్ ఫైన్	74-00	81-00
అక్కులు కొ:	47-00	50-00
19 పౌం బి:	50-00	54-00
24 పౌం బి:	64-00	65-00
యం. కె. కె.	—	68-00
కుసుమ బి.	49-00	58-00
ఢిల్లీ రోగాలు	60-00	33-00
కె. 12 బి:	60-00	31-00
తెల్ల కొన్నలు	40-00	46-00
చట్టి " 2 రం:	27-20	32-50
పచ్చ "	32-00	33-00
పసుపు	126-00	127-00
పెద్ద కందులు	51-00	56-00
చిన్న కందులు	45-00	50-00
మినుములు	60-00	66-50
పెసలు	40-15	41-50
ఉలవలు	26-00	27-00
తెల్లం	57-00	65-00
మిర్చి	145-00	250-00
చింతపండు కొ:	45-00	75-00
ఉల్లిగడ్డ	18-00	23-50
గోధుమలు బి:	52-00	61-00
ఎర్ర గోధుమలు		
నూక	52-00	53-00
మరుమలు	39-00	43-00
నువ్వులు	85-00	105-00
యిలాతి పలుకు	65-00	69-00
పెద్ద యిలాతి	90-00	92-00
ఆముదాలు	55-00	57-80
పత్తిగింజలు	32-50	36-50
మూకె	15-25	
పెద్ద కందిపప్పు	70-00	73-00
చిన్న కందిపప్పు	62-00	63-00
మినుప పప్పు	88-00	90-00
పెసర పప్పు	65-00	66-00
సెనగ పప్పు	54-00	56-00
సెనగ పప్పు	67-00	69-
అంక పప్పు		
ధనియాలు	50-00	65-00
ఇలాతి కాయ		

బొంబాయి మార్కెట్

బొంబాయి మార్చి 20

బులియన్ పెండి రెడి	289-00
నూనె గింజలు రెడి	
వేరుసెనగ పెద్దది	40-00
నిజాం	40-50
కొరమాండల్ రెడి	41-75
నూనె గింజలు (వాయిదా)	
ఆవిసె పెద్దది	81-75
" చిన్నది	29-75
ఆముదాలు (మద్రాసు)	32-75
" పెద్దది	31-75
వేరుశనగ నూనె	16-80
ఆవిసెనూనె	81-75
కొబ్బరి నూనె	28-25
ఆముదం (మొదటి రకం)	13-15
" (రెండవ రకం)	12-65
పుదీన	100-00
పాదరసం	2400
కర్పూరం	16-00
లవంగాలు	800-00
మిరియాలు	148-00
జాగిలుక్కు	557-00
ఏలం	182-00
తగరం	280-00
అర్జెంటీనా	150-00-120-00

సైనికుల కొరకు రు. 1000 విలువచేసే దుస్తుల విరాళం

(ఆంధ్రభూమి పత్రినిధి)
హైదరాబాదు, మార్చి 20

శ్రీ శ్రీరామ భూపాల్ కుమారె కుమారి వరలక్ష్మి భూపాల్ మనూరు వేలు రూపాయలు విలువచేసే దుస్తులను సైనికులకొరకు విరాళం యిచ్చారు ఈ దుస్తులను పౌరరక్షణ సంఘం ద్వారా అందచేసే నిమిత్తం నగర మేయర్ శ్రీమతి కుముదినీ దేవికి బహూకరించడం జరిగింది.

కార్మిక, ఫ్యాక్టరీల, ఉద్యోగశాఖలపద్దులసమర్పణ

(6వ పేజీ తరువాయి)

కొత్తగా 108 సంఘాలు రిజిష్టరు అయ్యాయి ఈ సంవత్సరాంతానికి మొత్తం మీద 513 రిజిష్టర్డు కార్మిక సంఘాలు పనిచేస్తున్నాయి 1962 అళరు వాటికి పనిచేసున్న రిజిస్టరు అయిన సంఘాలలో దాదాపు వసందాళ. 31-3-1962 తో అంతమయ్యే సంవత్సరానికి వార్షిక నివేదికలు అందజేశాయి. ఈ నివేదికలు పరిశీలనలో వున్నాయి.

1943, పారిశ్రామిక ఉద్యోగ స్థాయిలో ఉత్తరువులు)చటాన్ని సవరించే విషయమై కార్మిక సలహాబోర్డు చర్చించింది ఈ విషయంగురించి పరిశీలించటానికి బోర్డు వారు ఒక ఉపసంఘాన్ని నియమించారు. ఆ ఉపసంఘం తన నివేదికను అందజేసింది. అది చేసిన సిఫార్సులను బోర్డువారు సంతృప్తికరంగా ఆమోదించారు దీనికి సంబంధించిన ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయి.

కొత్త సంక్షేమ కేంద్రాల స్థాపన జరగదు

రక్షణ ప్రయత్నాల నిమిత్తం రాష్ట్రంలోని పౌర సంస్థలను కట్టుదిట్టంగా సమీకరించే వుద్దేశంతో 1962-63, 1963-64 సంవత్సరాలలో సంక్షేమ కేంద్రాలు వేటిని ప్రారంభించ తలపెట్టలేదు.

ప్రస్తుత జాతీయ అత్యవసర పరిస్థితి దృష్ట్యా1961-64లో కొత్తగా తరగతులేవీ ప్రారంభించ దలచడం లేదు.

1961 అక్టోబరులో పునరుద్ధరింపబడిన, ఆంధ్రప్రదేశ్ లేబరు బులెటును ఈ సంవత్సరం ప్రతినెలా సక్రమంగా ప్రచురింప బడుతూనే వుంది

పేమెంటు విధ్యం మిల్లులు మూసివేసిన మిల్లులు దుకాణాలు వ్యాపారసంస్థలు మొదలైన ఎంపిక చేసిన పరిశ్రమలలోని కార్మికుల స్థితి గతులను గురించిన సర్వే చేపట్టబడింది.

ఫ్యాక్టరీల చట్టం

1-1-1963 నాటికి వున్న ఫ్యాక్టరీల మొత్తం సంఖ్య 6758. 1962లో 840 ఫ్యాక్టరీలు రిజిష్టరు అయ్యాయి కొత్తగా వెలశిల్పబడిన ఫ్యాక్టరీల విషయంలో సంక్షేమం, భద్రతకు సంబంధించిన సర్దుబాట్లు మెరుగుగానే వున్నాయి.

పారిశ్రామిక భద్రత

ఇరతశాఖలుండా, పారిశ్రామికభద్రత ఆరోగ్యం ఉత్పాదకతలను పెంపొందించడం కొరకు హైదరాబాదులో పారిశ్రామిక భద్రత, ఉత్పాదకతల సంస్థ ఒకదానిని స్థాపించడానికి మంజూరు చేయబడింది. భవన నిర్మాణం జరిగింది. ఇందుకోసం ఏర్పరచిన సంఘం వారు యంత్రాలు తదితర పరికరాలను అమర్చే పనిని ప్రారంభించనున్నారు ఈ సంస్థ పని చేయడం ప్రారంభించిన వెంటనే అధునిక సాంకేతిక పద్ధతులను శేక యంత్రరక్షణ, భద్రతా చర్యలు, పారిశ్రామిక విద్యుదీకరణ ధారాళంగా గాలి ప్రవరించే ఏర్పాట్లు వృత్తి విషయక ప్రమాదాల ప్రభావం మున్నగు వాటిని గురించి ప్రదర్శనలను ఏర్పాటు చేయడాని కై ఉద్దేశించిన కేంద్రంగా ఉపయోగపడుతుంది. ప్రమాదాల సంఖ్యను వాటి తీవ్రతను పాధ్యమైనంతవరకు తగ్గించే నిమిత్తం ప్రజలు, పారిశ్రామికుల సహకారంతో ప్రత్యేకించి కార్మికుల సహకారంతో పారిశ్రామిక భద్రత వృత్తి విషయిక ప్రమాదాల విషయమై శిక్షణ కోర్సులను ఈ కేంద్రంలో నిర్వహించడానికి ప్రతిపాదింపబడింది.

ఉద్యోగ సాధకశాఖ

ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ సాధకశాఖలో క్రింది కేంద్రాలు పనిచేస్తున్నాయి. రాష్ట్ర రాజధానిలో ఈ శాఖ డైరెక్టరేటు ఉన్నది. హైదరాబాదులో 2, ప్రతి జిల్లాలో ఒక్కొక్కటి చొప్పున 21 ఉద్యోగ సాధక కేంద్రాలు పనిచేస్తున్నాయి. వాగార్జునసాగరు ప్రాజెక్టువద్ద ఒక ప్రాజెక్టు ఉద్యోగ సాధక కేంద్రం. హైదరాబాదులో వికలాంగులకోసం ఒక ప్రత్యేక ఉద్యోగసాధన కేంద్రం, వాల్తేరులో ఒకటి. హైదరాబాదులోని ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఒకటి మొత్తం రెండు విశ్వ విద్యాలయ ఉద్యోగ సమాచార, సలహా కేంద్రాలు. వివిధ అభివృద్ధి బ్లాకుల్లో స్థాపించిన 9 ఉద్యోగ సమాచార, సహాయ కేంద్రాలు ఈ శాఖక్రింద జరుగుతున్నాయి. అవిశాఖ ఉద్యోగ నియామకశాఖల సమాచార పథకం, వృత్తి విద్య, వృత్తివిషయక సమాచారపథకం అమలులో ఉన్నాయి. ఇవి రాష్ట్రమంతటికీ సంబంధించిన పథకాలు. డైరెక్టరేటుకు అనుబంధించిన రాష్ట్ర యూనిట్లు వీటిని అమలు పరుస్తున్నాయి.

ప్రయివేటు రంగంలో ఉద్యోగ నియమకశాఖల సమాచార సేకరణకు సంబంధించిన పథకాన్ని తెలంగాణాలో మిగిలిన నాలుగు జిల్లాలకు అదిలాబాదు. మెదక్, మహబూబ్ నగరు, కరీంనగరు జిల్లాలకు విస్తరింప చేయడంతో దానిని అమలు పరచడం పూర్తి అయింది.

వృత్తి విద్యా పథకం

రాష్ట్ర వృత్తి విద్యా యూనిట్టు "వర్క్ ఆఫ్ వర్క్" అనే మానవశ్రమ పొదుపు పథకాన్ని ప్రచురిస్తోంది. నిరుద్యోగులకు పుస్తకాలు ఉద్యోగ పత్రికలే ప్రస్తుతమున్న ఖాళీలు శిక్షణ సౌకర్యాలను గురించిన సమాచారం ఇందులో వుంటుంది

ప్రస్తుత అత్యవసర పరిస్థితులదృష్ట్యా సైన్యానికి కావలసిన అంగబలాన్ని రిక్రూటు చేసుకోవడంలో ముఖ్యంగా సాంకేతిక సిబ్బందిని రిక్రూటు చేసుకోవడంలో ఉద్యోగ సాధక శాఖ ప్రస్తుతం నిమగ్నమై వుంది ఎంప్లాయిమెంటు ఆఫీసర్లు అవసరమైన అంగబలాన్ని సమీకరించడానికి ప్రత్యేక కృషి చేస్తున్నారు.

సెయింట్ జాన్స్ అంబులెన్స్ బ్రిగేడ్ డివిజన్ శిక్షణ పూర్తి వందర్భంగా జరిపిన విశ్వాసంలో రాష్ట్రగవర్నర్ గౌరవ వందనం స్వీకారం చేస్తారు. శ్రీమహమద్ వఫ్దర్ హుస్సేనుకు రాష్ట్రగవర్నర్ ఛాంపియన్ షిప్ ట్రాఫిని బహూకరించినప్పటి దృశ్యం (ఫోటో సెంట్రల్ స్టూడియో)

"తటస్థ విధానం విడనాడడమంటే చైనాకు విజయం చేకూర్చడమే"

దండయాత్ర కారణాలపై ప్రధాని నెహ్రూ వివరణ

బొంబాయి, మార్చి 21

చైనా దండయాత్ర ఫలితంగా ఏర్పడిన నూతన పరిస్థితులలో కూడా భారతప్రభుత్వం తన తటస్థ విధానానికి కట్టుబడి ఉండడం అవసరమని ప్రధాని నెహ్రూ నేడు ఇక్కడ ఉద్ఘాటించారు.

ఇండియా తన తటస్థ విధానాన్ని విడనాడడంలేదు చైనాకు విజయం చేకూర్చడమేనని శ్రీ నెహ్రూ అన్నారు.

ప్రధాని నేడు, ఇక్కడికి వచ్చిన వెంటనే మహారాష్ట్ర శాసనసభ్యుల సమావేశంలో మాట్లాడుతూ పై విధంగా ఉద్ఘాటించారు.

చైనా దండయాత్ర ప్రమాదం ఒక వాటితో తొలిగిపోయేది కాదని, తన వ్యక్తిత్వానికి భారతదేశం దురాక్రమణకు ఎదుర్కోవాలని ఆయన అన్నారు

చైనా దురాక్రమణకు దారితీసిన కారణాలను ప్రధాని వివరించారు

ఈ సందర్భంలో ఆయన రష్యా, చైనా విభేదాలనుగురించి కూడా సూచనలుగా ప్రస్తావించారు. రష్యా, చైనా దేశాలకు వాటి వాటి స్వప్రయోజనాలు ఉన్నవనీ ఈ విభేదాలే సైద్ధాంతిక పాధాన్యాలలో కూడా ప్రతిఫలిస్తూ వున్నవని ఆయన అన్నారు శాస్త్ర, సాంకేతికరంగాలలో రష్యా మహా తరమైన అభివృద్ధిని సాధించినదని ప్రపంచ శాంతికోసం కృషిచేస్తూ ఉన్నదని ఆయన అన్నారు. చైనా మటుకు ప్రపంచశాంతికి ఒడ్డేవణం ఏదీ లేదని అందుచేతనే యుద్ధోన్మాద వైఖరిని అనుసరిస్తూ ఉన్నదని ప్రధాని అన్నారు.

ఇండియాచేత తటస్థ విధానానికి స్వస్తిచెప్పించి తద్వారా, తటస్థవిధానం ఒట్టి బూటకమనిపించి రష్యా సహాయాన్ని ఆవుచేయించాలనే కుయుక్తి పన్ని చైనాదండయాత్రకు పూనుకున్నదని శ్రీ నెహ్రూ వివరించారు.

ఈ విధంగా తన సిద్ధాంతాలే పరిమొనవని, రష్యా సిద్ధాంతాలు తప్పు సిద్ధాంతాలని చైనా ప్రపంచానికి రుజువుచెయ్యాలని యత్నిస్తున్నదని ప్రధాని వివరించారు.

శ్రీ నెహ్రూ, చైనా పాకిస్తాన్ సరిహద్దు ఒప్పందాన్ని గురించి ప్రస్తావించి ఈ ఒప్పందంపట్ల అనేక ప్రపంచ దేశాలు విరసన వైఖరిని వెలిబుచ్చాయని అన్నారు

సోవియెట్ రష్యా కూడా ఈ ఒప్పందంపట్ల అసంతృప్తిని ప్రకటించినట్టు తనకు తెలిసిందని ఆయన అన్నారు.

భారతరక్షణ నిబంధనల క్రింద అరెస్టయిన విదేశస్థులు

నలుగురనిర్దోషసభలో దర్శించగ వ్యవహారాల సెక్రటరీ మంత్రి శ్రీ జహర్నలీస్ వివరణ

న్యూఢిల్లీ మార్చి 20 (పి.టి.ఐ)

భారతదేశ వ్యతిరేక చర్యలలో పాల్గొన్న నేరంపై భారత రక్షణ నిబంధనల క్రింద ముగ్గురు చైనీయులను ఒక బ్రిటిష్ దేశస్థుణ్ణి అరెస్టు చేయడం జరిగిందని దేశీయాంగవ్యవహారాల సెక్రటరీ శ్రీఆర్. యం జహర్నలీస్ నేడు లోకసభలో తెలిపారు.

సభ్యుడు శ్రీ పి. సి. బాంక్ దేవ్ కు వ్రాత మూలకసమాధాన మిస్తూ ఆయన వీరిలో ముగ్గురు చైనీయులను విడుదల చేసి విదేశీయుల నిర్బంధ ఉత్తరువు [196] క్రింద తిరిగి అరెస్టు చేసారని అన్నారు.

జర్నలిస్టులకు రెండవ వేజ్ బోర్డు నియామకానికి ఒత్తిడి తేవాలి

రాష్ట్ర ప్రభుత్వానికి శ్రీతెన్నేటి విశ్వనాథం విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాదు, మార్చి 20

వర్కింగ్ జర్నలిస్టులకు రెండవవేజ్ బోర్డు నియామకానికి కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తేవాలని శ్రీ తెన్నేటి విశ్వనాథం నేడు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

కార్మిక శాఖ పద్దులపై అసెంబ్లీ చర్చలో పాల్గొంటూ శ్రీ తెన్నేటి విశ్వనాథం పై విధంగా విజ్ఞప్తి చేసారు

ఇతర వేజ్ బోర్డులను ఎన్నిటినో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినదని, అత్యవసర పరిస్థితి పాటుతో వర్కింగ్ జర్నలిస్టులకు మాత్రం వేజ్ బోర్డును ఏర్పాటు చేయక పోవడంలో న్యాయం లేదని శ్రీ తెన్నేటి అన్నారు.

వార్తా పత్రికలను తిరిగి వర్గీకరించవలసిన అవసరాన్ని ఆయన ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చారు. కిరాయి పారి వర్గీకరణ చేసిన అనంతరం పెక్కు వార్తా పత్రికలఆదాయం వృద్ధి చెందినదాని ఆయన అన్నారు

ఒక వార్తా పత్రికను మూసివేసేటప్పుడు దానిలోని ఉద్యోగులకందరికీ బకాయిలు చెల్లించేట్లు ప్రభుత్వం చూడాలని ఆయనఅన్నారు. వేజ్ బోర్డు సిఫార్సులను పూర్తిగా అమలు పరచేట్టు కూడా చూడాలని ఆయన అన్నారు.

కార్మికఅవార్డులు

కార్మిక అవార్డులను అమలు పరచడంలేదని శ్రీ కె. నాగయ్య(కమ్యూ) అన్నారు.

బస్సు ప్రయాణికులకు సౌకర్యాలు మరికొన్ని కలుగజేయాలని శ్రీ కె. అప్పారావు (కాం) అన్నారు.

వ్యవసాయ కూలీలకు కనీస వేతనాల కమిటీ చేసిన సిఫార్సులను అమలు పరచాలని శ్రీ వి. సత్యనారాయణ (కమ్యూ) కోరారు.

విజయవాడలో రోడ్డురవాణా కార్పొరేషన్ వర్క్‌షాపు నెలకొల్పవలసిన ఆవశ్యకత ఉన్నదని ఆయన అన్నారు.

రోడ్డురవాణా కార్పొరేషన్ అధికారులకి వస్త్రం కాటిల్లకుండా నిరోధించాలని ఆయన అన్నారు.

బస్సు ప్రయాణికులకు షెల్టర్లు

హైదరాబాదు-సంచిలిపట్నం బస్సు రూటులలోని అన్ని పెట్రోలబంకు ప్రయాణికులకు షెల్టరులు ఏర్పాటుచేయాలని శ్రీ జి. వెంకటేశ్వర్లు (కాం) కోరారు.

పనివారికి కనీస వేతనాలు

రాష్ట్రంలో ప్రతి పనివారికి కనీస వేతనంగా రు. 100లు నిర్ణయించాలని (శ్రీ పి. డి. నాయుడు (స్వ) సూచించారు. ప్రతి జిల్లా ముఖ్య కేంద్రంలోనూ కార్మిక కోర్టులను ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. మధ్య మధ్యలో పనివారికి వైద్య పరీక్షలు ఏర్పాట్లు చేయాలని, వారి ఆరోగ్య శిక్షణ చర్యలు గైకొనాలని ఆయన సూచించారు.

ఫ్యాక్టరీ యజమానులు అత్యవసర పరిస్థితిని అవకాశంగా తీసుకొంటున్నారని శ్రీ టి. అంజయ్య (కాం) ఆరోపించారు. యజమానులకువ్యతిరేకంగా తమ కేసులలో వాదించడానికి కార్మికులు అధిక ఫీజులపై న్యాయవాదులను పెట్టుకోలేరు కాబట్టి ఉచితంగా వారికి ఆ సౌకర్యాన్ని కలుగచేయాలని ఆయన అన్నారు.

బస్సురూట్లు జాతీయకరణ

అత్యవసర పరిస్థితి కాలంలో రోడ్డురవాణా జాతీయ కరణ కార్యక్రమాన్ని నిలిపివేసి దానికి లభించిన నిధులను పారిశ్రామిక విస్తరణకు వినియోగించాలని శ్రీ వి. నాగభూషణ రావు (యు.డి యఫ్.)అన్నారు.

శ్రీ వావిలాల విమర్శ

రోడ్డురవాణా కార్పొరేషన్ కార్యకలాపాల నిర్వహణ తీరును శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య విమర్శించారు. బస్సులు సకాలంలో నడవడం లేదని ఆయన ఆరోపించారు. కార్పొరేషన్

(మిగతా 4వ కాలంలో)

వ్యవసాయోత్పత్తులను పెంచే విషయంలో నిర్లక్ష్యముండబోదు

లోకసభలో మంత్రివర్గ ప్రతినిధుల హామీ

న్యూఢిల్లీ, మార్చి 20 (పి. టి. ఐ.)

మూడవ ప్రణాళిక లక్ష్యాలను సాధించడానికి వ్యవసాయోత్పత్తులను పెంచే విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉండబోదని ఉత్పత్తిదారులకి వినియోగదారులకి నష్టం కలించే విధంగా ధరల స్థాయిని హెచ్చుతగ్గులు కానిత్తమని ఇద్దరు మంత్రివర్గ ప్రతినిధులు లోకసభలో హామీయిచ్చారు.

ఆహార వ్యవసాయ పద్దులపై నేడు సభలో అసంపూర్ణంగా చర్చ జరిగింది.

మూడవ ప్రణాళికలో వ్యవసాయ వస్తువుల ఉత్పత్తి లక్ష్యాలను సాధించలేదని విమర్శిస్తూ పలువురు సభ్యులు వ్యవసాయోత్పత్తులకు గిట్టుబాటైన ధర లభ్యమయ్యేట్టు చూడాలనీ, తక్కువ ఉత్పత్తివల్ల కలిగే నష్టతను నివారించడానికి చక్కెన ఉత్పత్తి పథకాన్ని దూరదృష్టితో ఆలోచించి రూపొందించాలని కోరారు

(6వ కాలం తరువాయి)

అధికారులు విడిగా కార్డులో లేక బస్సులలో ప్రయాణం చేయాలనీ, తద్వారా ప్రయాణికులకష్టనష్టాలను వారు తెలుసుకోగలుగుతారని ఆయన అన్నారు.

రిక్షాడ్రయివర్లసహకారసంఘాలు

నగరంలో రిక్షాడ్రయివర్ల సహకార సంఘాలను ఏర్పాటు చేయడానికి రు. 10 లక్షలు అదనంగా చేయవలసినదని శ్రీ యం. యం. హసీమ్ (కాం) కోరారు.

చాలినన్ని బస్సులు లేకపోవడం వల్లనూ, ఆలస్యంగా నడుస్తూ ఉండడం వల్లనూ కృష్ణా జిల్లాలో పెక్కుమంది ప్రయాణికులు బస్సుస్టాపుల వద్ద నిరీక్షిస్తున్నారని శ్రీ కొత్తాని వెంకటరత్నం (కాం) అన్నారు.

విజయవాడవద్ద ఆర్. టి. సి. వర్క్‌షాప్ ను ఏర్పాటుచేయవలసిన అవసరం ఉన్నదని ఆయన అన్నారు.

32 లక్షల టన్నులు చక్కెర అధికోత్పత్తికి ప్రభుత్వ సంకల్పం

కేంద్రమంత్రి యస్. కె. పాటిల్ సూచన

న్యూఢిల్లీ మార్చి 20 (పి.టి.ఐ)

చక్కెర పరిశ్రమలో దేశంలో పెరుగుతున్న అవసరాలను తీర్చి మరింత ఎక్కువ పరుగును ఎగుమతిచేసే నిమిత్తం 1963 వ సంవత్సరం పంట కాలంలో 32 నుండి 33 లక్షల టన్నుల చక్కెరను ఎక్కువగా ఉత్పత్తి చేయడానికి ఇప్పటినుండి చర్యలు గైకొనాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది ఆహార, వ్యవసాయ విషయాలపై పార్లమెంటు సభ్యుల ఇష్టాగోష్ఠి పలహా సంఘ సమావేశంలో కేంద్ర ఆహార వ్యవసాయ శాఖామంత్రి శ్రీ యస్ కె. పాటిల్ పై విధంగా చెప్పినట్టు తెలుస్తున్నది.

ఈ లక్ష్య సాధనకు గాను చెరకు ఉత్పత్తిదారులకు చక్కెర ఫ్యాక్టరీలకు తగిన ప్రోత్సాహం కలిగించ బడుతుందని కూడా శ్రీ పాటిల్ చెప్పారు.

ప్లాజా సికిందరాబాద్
ఫోన్ : 73655
నేటి నుంచి
"సైకో" చిత్రం తర్వాత మీ ఒడలు పులకరింపజేసే మరొక భయానక చిత్రం :—
ఆల్ ఫ్రెడ్ హిచ్‌కాక్ నిర్మించిన
రియర్ విండో
(REAR WINDOW)
(టెక్నికలర్)
నటీనటులు జేమ్స్‌స్టూవర్ట్, గ్రేస్ కెల్లి, వెండెల్ కోరె, థెల్మారిట్టర్
ఆటలసమయాలు : 6-30, 9-30

రేపే మధ్యాహ్నం 2-45 గంటలకు విడుదల :
వ్యసుఖానికి-పిల్లలయెడ వాత్సల్యానికి మధ్య, అదర్శాలకు-అహానికి మధ్య భర్తయెడ-తండ్రియెడ ఉన్న విధుల మధ్య సంఘర్షణలతో భావగర్భితంగా నిర్మించబడిన ఒక స్త్రీ గాథ....
ప్రసూనా పిక్చర్స్ వారి
మమకారం

నటీనటులు : సావిత్రి, శివాజీగణేశన్, ఎస్. వి. రంగారావు, నాగయ్య, బాలయ్య, టి. ఆర్. రామచంద్రన్, సుందరీబాయ్, శాంతి
దర్శకుడు సంగీతం నిర్మాత
ఆదుర్తి సుబ్బారావు ఘంటసాల కె. అచ్యుతవర్ధనరావు
సాగర్ హైదరాబాద్ అలంకార్ సికిందరాబాద్
రోజు 3 ఆటలు : 2-45, 6-30, 9-30
—వాణి రిలీజ్—

రేపే మధ్యాహ్నం 12-30 గంటలకు విడుదల :
"నేరాన్ని అణచివేయాలిగాని నేరస్తుణ్ణికాదు" - ఈ చిత్రం ఇతివృత్తానికి ఇదే ఆధారం.....
ఓ. పి. రాలహాన్ సమర్పించు

గెహరా దాగ్
నటీనటులు : రాజేంద్రకుమార్, మాలాసిన్హా, ఉషాకిరణ్, మదన్ పురి, నవీన్ మోహన్ కృష్ణ, లలితాపవార్, సుందర్, తువ్ తువ్ రేలంగి
నిర్మాత, దర్శకుడు: ఓ. పి. రాలహాన్ సంగీతం, రవి
పాటలు : షకీల్ సంభాషణలు అహసాన్ రిజ్వి
జమరుద్-హైదరాబాద్ ఎడ్వాన్స్ బుకింగు నడుస్తోంది 10-30 మొదలు 12-30 మధ్య, తిరిగి ఆటలసమయాలలోను గలదు
ప్రకాష్-మంగళ్‌హాట్ మనోహర్-సికిందరాబాద్
ఎడ్వాన్స్ బుకింగు ఆటల సమయాలలో మాత్రం గలదు (రెండు థియేటర్లలో స్త్రీలకు ప్రత్యేక స్థలం గలదు.)
మార్చి 22, 23, 24 తేదీలలో మూడు థియేటర్లలో
ప్రతిరోజు 4 ఆటలు : 12-30, 3-30, 6-30, 9-30
కాలహాన్ ప్రొడక్షన్స్ : చిరస్మరణీయమైన నామధేయం
—శ్రీ బాలాజీ పిక్చర్స్ రిలీజ్—

ఆకాశవాణి

శుక్రవారం
22-3-1963

హైదరాబాద్-ఎ

405 4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాత్ 6-35 కార్యక్రమ వివరణ 6-40 ఆంగ్లమున వార్తలు 6-45 భక్తిరంజని: 6-55 మాక్తిముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 ప్రస్తుతాంశం 7-20 గాంధీ మార్గము (విజయవాడ నుండి రికార్డు) 7-30 ఎస్. రాజమణ్యుఖం 7-45 పి. ఎస్. భోటికర్: వయొలిన్ 8-00 ఆంగ్ల ముఖ వార్తలు 8-15 దేశభక్తి పాటలు 8-30 వి. ఎస్. అనంతరావు : వీణ 9-00 ప్రహార సమాప్తి.

మ: 11-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రికార్డు) 1-00 రేడియో కళాశాల 1-30 పి. ఎస్. భోటికర్: వయొలిన్ 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 హైదరాబాద్ బి వరె 2-10 ఉర్దూలో వార్తలు 2-20 హైదరాబాదు బి వరె 2-30 ప్రహార సమాప్తి.

సా: 3-00 స్థానిక ప్రకటనలు 3-05 ప్రాంతీయ వార్తలు 3-20 మరాఠీ కార్యక్రమం 7-00 తెలుగులో వార్తలు 7-15 గాంధీవర్ (ఉర్దూ)7-30 హైదరాబాద్ బి వరె 7-45 కర్ణాటక సంగీత కచేరీ (మద్రాసు నుండి రికార్డు) 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 జీవితమో బొమ్మలాట నాటిక తెలుగు 9-45 నాటిక (ఉర్దూ)

హైదరాబాద్-ఎ

405 4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాత్ 6-35 కార్యక్రమ వివరణ 6-40 ఆంగ్లమున వార్తలు 6-45 భక్తిరంజని (హైదరాబాదు నుండి రికార్డు) 6-55 సూక్తిముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 పేటి విశేషం 7-20 గాంధీ మార్గము 7-30 ఆందుకూరి యజ్ఞనారాయణ శాస్త్రి: వయొలిన్ 8-00 ఆంగ్ల ముఖ వార్తలు 8-15 దేశభక్తి గీతాలు (హైదరాబాదు నుండి రికార్డు) 8-30 హైదరాబాదు వరె 9-00 ప్రహార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము రికార్డులతో కూర్చిన రూపకం 1-00 విశ్వవిద్యాలయాలకు (హైదరాబాద్ నుండి రికార్డు) 1-30 భారత దేశం: సైనికాతం-రూపకం 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ మార్పు, ప్రసార సమాప్తి.

సా: 3-00 స్థానిక ప్రకటనలు 3-05 ప్రాంతీయ వార్తలు 3-20 గ్రామస్థుల కార్యక్రమం7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము7-30 జయభేరి రూపకం 7-45 సంగీత కచేరీ (మద్రాసు నుండి రికార్డు) 9-00 ఆంగ్లమున వార్తలు 9-30 నాటిక (హైదరాబాదు నుండి రికార్డు) 9-45 బలిజేపల్లి రామకృష్ణశాస్త్రి 10-30 ఆంగ్లమున వార్తలు 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

10-15 పి. ఎస్. భోటికర్: వయొలిన్ 10-30 ఆంగ్లమున వార్తలు 10-35 వాతావరణ మార్పు, ప్రసార సమాప్తి

హైదరాబాద్-బి

89 42 మీ (3355 కిలోసై)

ఉ: 6-30 హైదరాబాద్ ఎవరె 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాదు ఎ వరె 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ: 12-30 హైదరాబాదు ఎ వరె 2-00 వాతావరణ మార్పు, ఎస్. రాజమణ్యుఖం 2-30 ప్రహార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాద్ ఎ వరె 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము7-30 జయభేరి రూపకం 7-45 సంగీత కచేరీ (మద్రాసు నుండి రికార్డు) 9-00 ఆంగ్లమున వార్తలు 9-30 నాటిక (హైదరాబాదు నుండి రికార్డు) 9-45 బలిజేపల్లి రామకృష్ణశాస్త్రి 10-30 ఆంగ్లమున వార్తలు 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

వేడే చూడండి !
గృహస్థి (జెమినీ స్టూడియోస్)
సంభాషణలు: పండిట్ ముఖ్ రాంశర్మ
ఇప్పుడు దిగ్విజయంగా నడుస్తోంది
ప్యాలెస్-హైదరాబాద్
అజంతా-సికిందరాబాద్
రోజు 3 ఆటలు:
3-30, 6-30, 9-30
అజంతా టాకీసులో స్త్రీలకు ప్రత్యేక స్థలం గలదు

Printed by K. R. Pattabhiram, B.A. for the Proprietors at the 'Deccan Chronicle Press. 36. Sarojini Devi Road. Secunderabad Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E. Editor: Gora Sastry.